విలేకరులు కావలెను
ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే ఉదయం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
సంపుటి : 12 సంచిక : 35 వెల: 3/-


## పరకామణి చోరీ కేసులో చట్టప్రకారం చర్యలు

**ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ..విచారణ 16కు వాయిదా**

అమరావతి,డిసెంబర్10 తిరుమల పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చోరీ కేసులో ఎన్వీఆర్ నమోదు చేసి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకొనేందుకు సీఐడీ, ఏసీబీ డీజీలకు హైకోర్టు వెసులుబాటు కల్పించింది. చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంతో

➤ మిగతా 2వ పేజిలో..


గురువారం 11 డిసెంబర్ 2025 | SIMULTANEOUSLY PUBLISHED FROM KURNOOL AP & TS, BENGALURU, MUMBAI, CHENNAI, KERALA, PATNA, KOLKATA & DELHI | www.metroudayam.com | పేజీలు 12


# రెండు లక్షల 50 వేల కోట్లు అప్పులు

- **కూటమి ప్రభుత్వ అప్పులపై శ్వేతపత్రం**
- **మండలి ప్రతిపక్ష నేత బొత్స డిమాండ్**

విజయనగరం,డిసెంబర్10 మెట్రో ఉదయం)



కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చాక చేసిన అప్పులను వేటికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. బుధవారం విజయనగరంలోని జిల్లా వైఎస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల 50 వేల కోట్లు అప్పులు చేశారని అప్పులను వేటికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలనీ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు వైద్య విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించాలంటే ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ప్రజలు విద్యావేత్తలు, యువత అందరూ స్వచ్ఛందంగా వచ్చి ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటికరణ కాకుండా సంతకాలు చేశారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అవినీతి స్వార్థం వారి తాబేదారులకు ఆదాయం కల్పించే మార్గంగా ఎంచుకుందని

➤ మిగతా 2వ పేజిలో..

# పల్లెలే దేశానికి వెన్నెముక

- **అధికారుల పనితీరుతోపే గ్రామాల పటిష్టం**
- **ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నా**
- **ప్రతిభ ఆధారంగా పంచాయితీరాజ్ ఉద్యోగుల ప్రమోషన్లు**
- **ఆదాయవనరులు పెంచడంలోనూ ఉద్యోగులే కీలకం**
- **పంచాయితీరాజ్ ఉద్యోగుల సమావేశంలో డిప్యూటి సిఎం పవన్**

అమరావతి,డిసెంబర్10(మెట్రో ఉదయం)



పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతలు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్ కుమార్, కృష్ణతేజ,

➤ మిగతా 2వ పేజిలో..

## కేంద్ర సమచార , కేంద్ర విజిలెన్స్ కమిషన్ నియామకం

**ప్రభుత్వ ప్రతిపాదనలను విభేదించిన రాహుల్**

న్యూఢిల్లీ,డిసెంబర్10 మెట్రో ఉదయం)



కేంద్ర సమచార కమిషన్, కేంద్ర విజిలెన్స్ కమిషన్ వంటి పారదర్శక సంస్థలకు కీలక నియామకాలు ఖరారు చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్యానల్ బుధవారంనాడు నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశం ముగిసింది. ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో పాటు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. సుమారు 88 నిమిషాల పాటు సమావేశం జరిగింది. రాహుల్ గాంధీ పీఎంఓ కార్యాలయానికి ఒంటిగంట సమయానికి చేరుకున్నారు. 1.07 నిమిషాలకు సమావేశం ప్రారంభమైంది. సమావేశానంతరం అత్యున్నత పదవులకు మోదీ

➤ మిగతా 2వ పేజిలో..

## ఇండిగో సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత

**కేరళ సిపిఎం ఎంపి రహీమ్ విమర్శలు**

న్యూఢిల్లీ,డిసెంబర్10మెట్రో ఉదయం)

ఇండిగో సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యతని సిపిఐ(ఎం) ఎంపి ఎ.ఎ.రహీమ్ పేర్కొన్నారు.నియంత్రణ లేని ప్రయివేటీకరణ మరియు నిబంధనల సడలింపుల ప్రత్యక్ష పలితమే ఈ సంక్షోభమని అన్నారు. ఇది భారతదేశ విమానయాన రంగాన్ని ద్వీధాధిపత్యంగా మార్చిందని అన్నారు. విమానయాన సంస్థకు అనుగుణంగా ్ర÷÷-లట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డిటిఎల్) నిబంధనలను నీరుగార్చవద్దని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రాజ్యసభలో జీరో అవర్ సందర్భంగా ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ఈ సంక్షోభానికి ఇండిగో ఒక్కటే కారణం కాదని అన్నారు.'ఈ భారీ సంక్షోభం వెనుక ఉన్న ఏకైకక దోషి కేంద్ర ప్రభుత్వం. ఇది ప్రభుత్వ నయాఉదారవాద ఆర్థికవిధనాలు, ప్రైవేటీకరణ మరియు భారతవిమానయాన రంగంపై నియంత్రణ సడలింపుల ప్రత్యక్ష ఫలితం' అని అన్నారు. మార్కెట్ కేంద్రీకరణను సూచిస్తూ.. ఇండిగో ప్రస్తుతం అన్ని విమాన సర్వీసుల్లో

➤ మిగతా 2వ పేజిలో..

# ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు

- **అప్పల రీ షెడ్యూల్‌తో వడ్డీ భారం తగ్గే ఛాన్స్**
- **వృద్ధిరేటు పెంచేందుకు అవసరమైన చర్యలు**
- **గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర పెరిగిన ధాన్యం కొనుగోళ్లు**
- **ఉన్నతాధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు**

అమరావతి,డిసెంబర్10(మెట్రో ఉదయం)




ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి శాఖ చేసిన పనులన్నీ తన వద్ద రికార్డు రూపంలో ఉన్నాయని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సు నిర్వహించారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని.. అప్పులు రీ షెడ్యూల్ అయితే వడ్డీ భారత తగ్గుందని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుందని ఆయన వివరించారు. కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి.. యూసీలు ఇవ్వండని వారిని కోరారు. ఫైళ్లలైను పెండింగులో పెట్టొద్దని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. పని తీరు మెరుగు పరచుకోవాలంటూ వారికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంచేశారు. అనంతపురం వేరుశనగ రైతులకు దేశంలోనే తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఆ జిల్లాలో కరవు తీర్చేందుకు

➤ మిగతా 2వ పేజిలో..



## 15లోగా స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలి

**అధికారుల ఆదేశాలు జారీ**

అమరావతి,డిసెంబర్10మెట్రో ఉదయం)

క్యూ ఆర్ కోడ్‌తో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను ఈ నెల 15లోగా తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.గడువులోగా తీసుకోకపోతే మిగిలిన కార్డులను కమిషనరేట్‌కు తిరిగి పంపిస్తారని అధికారులు స్పష్టం చేశారు. దీంతో పలువురు రేషన్ కార్డుదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని.. కార్డులు కావాల్సిన వాళ్లు

➤ మిగతా 2వ పేజిలో..

# పల్లెలే దేశానికి వెన్నెముక

➢ మొదటి పేజీ తరువాయి

వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు.. తీసుకోకుంటే ఒప్పు అయిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. అయినా కూడా తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎంగా తన సొంత తెలివి తేటలు ఏమీ కూడా వాడడంలేదన్నారు. బలమైన అధికారులు తనతో ఉన్నారని.. రిఫామ్స్ తీసుకువచ్చి పనిచేశారని అన్నారు. గతంలో చాలా అంశాల్లో పారదర్శకత లేదని తన దృష్టికి తీసుకు వచ్చారని.. సమీక్షల సమయాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని.. తనకు ఉద్యోగులంటే ఎనలేని గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇంట్లో, ఆఫీసుల్లో ఉద్యోగులకు ఉండే సాధక బాధకాలపై తనకు అవగాహన ఉందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ఏమి చేయాలని ఆలోచన చేస్తే.. రిఫామ్స్ తేవాలని అధికారులు చెప్పారని అన్నారు. కష్టపడి పని చేసే వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యమని భావించి అమలు చేశామని డిప్యూటీ సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు, మౌలిక

వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారు ఉద్యోగుల ఇబ్బందులను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. తాము ఉద్యోగుల ఇబ్బందులు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రెండు లక్షల మంది అవుట్ సోర్సింగ్‌లో ఉన్నారని.. వీరికి పదోన్నతలు ఎలా చేయాలనే అంశంపై మాట్లాడితే వెంకటకృష్ణ వెనెముకలాగా పనిచేశారని తెలిపారు. నేటికీ మన దగ్గర వ్యవస్థలు బలంగా ఉన్నాయంటే వెంకట కృష్ణ, శశిభూషణ్ లాంటి అధికారులు ఉండటమే కారణమని చెప్పారు. ఇదంతా ఒక్కరు చేసింది కాదని.. అందరూ సమిష్టిగా అధికారుల సమూహం పని చేయడం ద్వారానే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని.. క్లీన్ గవర్నెన్స్ కావాలని మాత్రమే అధికారులకు చెప్పానని తెలిపారు. తన తండ్రి తాలూకా అనుభవం తనకు పని చేసింది కాబట్టే.. సీనియారిటీ, క్యాపబులిటీ చూడాలని మాత్రమే చెప్పానన్నారు. బదిలీలు, పదోన్నతులపై అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సిఫార్సు లెటర్లు ఇచ్చారని.. అయితే వారు సిఫార్సు చేసిన అధికారికి అర్హత ఉంటేనే చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఈ విధానం అమలు కాలేదని.. ఈ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని పవన్ చెప్పారు. పూర్తి పార్శదర్శకంగా పదోన్నతలు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాలలో మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంపదను పెంచిన తర్వాత హక్కుల గురించి, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా.. అన్నీ ఒకేసారి చేయలేం అనేది గుర్తించాలని పవన్ అన్నారు. గ్రూప్ 1 ద్వారా ఎంపీడీఓలు, డీడీలుగా పదోన్నతిని చట్టబద్ధంగా అమలు చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు సహకారం వల్లే నేడు ఇంతమందికి పదోన్నతులు కల్పించకలిగామన్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును.. పంచాయతీ డెవలప్ మెంట్ ఆఫీసర్‌గా మార్చామని.. 73వ రాజ్యాంగ స్ఫూర్తితో గ్రామాలలో డీడీఓ కార్యాలయాలను ప్రారంభించామన్నారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందితో పని చేసేలా చేశామని చెప్పారు. అన్ని స్థాయిల ఉద్యోగులు ఒకే చోట నుంచి పని చేసేలా సౌకర్యాలు కల్పించామన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేధింపులు రాకుండా చూడాలని సూచించారు. ఉద్యోగులపై దాడి జరిగితే మాత్రం క్షమించేది లేదని.. వారి రక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. అది ప్రజాప్రతినిధి అయినా, రాజకీయ నేత అయినా చర్యలు తీసుకుంటామని అన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అధికారిని దూషిస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉద్యోగులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పవన్ తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఉద్యోగులదే కీలక బాధ్యత అని.. మరింత విస్తృతంగా సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం తీసుకు వచ్చిన సంస్కరణలు నేడు ఆరంభం మాత్రమే అని.. ముందు ముందు చట్టబద్ధంగా మరిన్ని సంస్కరణలు చేస్తామని వెల్లడించారు. 'ప్రతి ఉద్యోగి నా శాఖల్లో నా కుటుంబ సభ్యుడే.. ప్రజలకు సేవలు చేయడం మీ వంతు.. మిమ్మల్ని మంచిగా చూడటం మా బాధ్యత. మీకు ప్రమోషన్లు వస్తే ఎంత ఆనందం చూపారో.. మీ వద్దకు వచ్చే పౌరుడు కూడా మీ సేవలు ద్వారా అంతే ఆనందం పొందాలి. తప్పు చేస్తే నాతో సహా ఎవరైనా శిక్షార్హులే అనేది అందరూ గుర్తుంచుకోండి. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించాలని కమిషనర్‌ను కోరుతున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## పరకామణి చోరీ కేసులో చట్టప్రకారం చర్యలు

➢ మొదటి పేజీ తరువాయి

పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు కొనసాగించాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసేందుకు సేకరించిన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు సూచించింది. టీటీడీ అప్పటి ఏవీఎస్వో వై. సతీష్ కుమార్ పోస్టుమార్టం సర్టిఫికేట్‌ను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన సమాచారాన్ని అవసరమైన మేరకు ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తో పంచుకోవాలని స్పష్టీకరించింది. సీఐడీ, ఏసీబీ డీజీలు దాఖలు చేసిన నివేదికలను పరిశీలించిన అనంతరం హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈనెల 16కు వాయిదా వేసింది.

## తిరుమలలో దుపట్టా మోసం

- దర్యాప్తు ప్రారంభించిన ఎసిబి
- విరుద్ధంగా వ్యవహరించిన నాటి మండలి
- మండిపడ్డ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

తిరుపతి,డిసెంబర్10 తిరుమల దేవస్థానంలో రూ.54 కోట్ల నకిలీ పట్టు దుపట్టా మోసం బయటపడింది. ఈ విషయమై ఏసీబీ దర్యాప్తు ప్రారంభించింది. దీంతో త్వరలోనే మరిన్ని వివరాలు బయటపడనున్నాయి. అయితే, తాజాగా దీనిపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఓ జాతీయ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'ఏదైనా దేవస్థానంలోకి వెళితే.. మీకు కొంత దుష్ప్రవర్తన కనిపిస్తుంది. పరకామణి విషయంలోనూ చాలా మంది చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. టీటీడీలో ఎప్పటినుంచో కొంతమంది ఇష్టమెచ్చినట్లుగా చేశారు. ఈ మోసం ఇప్పుడు వెలుగులోకి రావడానికి ఏకైక కారణం.. మనకు బలమైన టీటీడీ బోర్డు, ప్రభుత్వం ఉండటమే. నేడు మనందరికీ ముఖ్యమంత్రి నుంచి మార్గదర్శకత్వం ఉంది. సరైన ప్రణాళికులతో ముందుకు సాగుతున్నాం. గతంలో మేము పుకార్లను మాత్రమే విన్నాం. ఇప్పుడు అక్కడ ఏం జరిగింది, ఏం చేశారో నిజాలు తెలుస్తున్నాయి. భారతదేశంలోని ఇతర మతాలతో పోలిస్తే.. ప్రభుత్వ చర్యలు, బహిరంగ ప్రకటనలకు సంబంధించి హిందువులను అవమానంగా చూస్తున్నారు. నేను గతంలో చెప్పినట్లుగా హిందువులను లక్ష్యంగా చేసుకుని నిలదీస్తున్నారు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ చెప్పారు.

# ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు

➢ మొదటి పేజీ తరువాయి

ఇజ్రాయెల్ సాంకేతికతను పరిశీలించాం. రాయలసీమలో పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉండేది. అనంతపురం జిల్లాలో నాణ్యమైన వేరుశనగ పండేలా చర్యలు చేపట్టాం. అన్నా హజారే, రాజేంద్రసింగ్ స్ఫూర్తితో జలసంరక్షణ చేపట్టాం. రాయలసీమలో ఇప్పుడు భూగర్భజలాలు పైకి వచ్చాయి. భూగర్భజలాలు 3 మీటర్లకు చేరితే ఖర్చుపెట్టే బ్జడెట్ తగ్గుతుంది. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ బాగా తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. దేశంలో ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే' అని చంద్రబాబు అన్నారు.మరోవైపు ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. 23 జిల్లాల్లో ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు వివరించారు. గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పెరిగాయని ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం 2,606 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియ జరుగుతున్నదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద 7.89 కోట్ల గోనె సంచులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలోనే రూ.4,085 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఏడాది మొత్తంగా 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ఈ సమీక్షా సమావేశంలో వివరించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు వ్యవసాయ, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సమావేశంలో వివిధ శాఖలపై ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు, కార్యదర్శులు, పలు విభాగాల అధిపతుల పాల్గొన్నారు.

## 15లోగా స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలి

➢ మొదటి పేజీ తరువాయి

దగ్గరలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో రూ.200 చెల్లించి.. తమ పూర్తి అడ్రస్ ఇచ్చి దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని అధికారులు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. రేషన్ కార్డులు, రైస్ పంపిణీ విషయంలో కొత్త సంస్కరణలు తీసుకొస్తోంది. ముఖ్యంగా రేషన్ పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకత కోసం స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తెచ్చింది. క్యూఆర్‌తో కూడి స్మార్ట్ రేషన్ కార్డులను ఆగస్టు నుంచీ పంపిణీ చేస్తోంది. అయితే.. చాలామంది ఇప్పటివరకు ఈ కార్డులను తీసుకోలేదు. దీంతో ఈనెల 15 లోగా కార్డులు తీసుకోవాలని ప్రభుత్వం డెడ్ లైన్ విధించింది. స్మార్ట్ కార్డులను కమిషనరేట్ నుంచి నేరుగా ఇంటి అడ్రస్‌కు పంపుతారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో డీలర్ల వద్ద ఉన్న రేషన్ కార్డుల్లో మృతిచెందిన వారు, వలస వెళ్లినవారి కార్డులు అలాగే మిగిలిపోయాయని అధికారులు చెప్పారు. వారి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని.. త్వరలో ఆయా స్మార్ట్ కార్డులను పరిశీలించి రద్దు చేస్తామన్నారు. రేషన్ డీలర్.. స్మార్ట్ కార్డుని స్కాన్ చేయగానే లబ్దిదారుడి కుటుంబానికి సంబంధించి పూర్తి వివరాలు, ఫొటోలతో పాటు అడ్రస్, రేషన్ దుకాణా వివరాలు వస్తాయి. బయోమెట్రిక్ పనిచేయకపోతే ఐరిస్ ద్వారా స్కాన్ చేస్తారు. స్మార్ట్ కార్డుల ద్వారా ఎలాంటి అవకతవకలు జరగకుండా రేషన్ పంపిణీ పారదర్శకంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తానికి స్మార్ట్ కార్డుల పంపిణీ విషయంలో ఏపీ సర్కార్ పూర్తి క్లారిటీ ఇచ్చింది. లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు.

# రెండు లక్షల 50 వేల కోట్లు అప్పులు

➢ మొదటి పేజీ తరువాయి

పేద ప్రజల కోసం కాదన్నారు. ప్రైవేట్ వైద్య కళాశాల వల్ల లాభం చేకూరుతుందని కూటను ప్రభుత్వం చెప్పడాన్ని మండిపడ్డారు. దీనిపై ఈ నెల 18న రాష్ట్ర గవర్నర్ ను కలిసి కోటి సంతకాలను సేకరణ పత్రాలను అందజేస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కళాశాలకు 8000 కోట్లు అవసరమని ఇప్పటికే 1800 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, మిగతా 6500కోట్లు ఖర్చు పెడితే 17 కళాశాలలో ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల కాలంలో 2,50,000 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆ ఖర్చులకు దేనికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు కేంద్ర విమానయాన శాఖ మంత్రి ఇండిగో విమానాలు సమస్య వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వ ఆధీనం నడిచే ఇండిగో విమాన సమస్యను రాష్ట్ర మంత్రిగా ఉన్న నారా లోకేష్ పర్యవేక్షణ చేయడం ఏమిటని మండిపడ్డారు చీపురుపల్లి నియోజకవర్గంలో నీ గుర్ల మండలంలో స్టీల్ ఎ÷-లాంట్ విషయంలో ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు. ప్రజలకు అవసరమైతే స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయాలని ప్రజలకు అవసరం లేకపోతే వద్దని హితవు పలికారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రికి సంబంధిత శాఖ మంత్రికి లెటర్లు రాశానని తెలిపారు. ఈ స్టీల్ ఎ÷-లాంట్ విషయం శాసన మండలిలో ప్రశ్నిస్తానన్నారు. ఈ సమావేశంలో వైయస్సార్సీపి విజయనగరం జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యేలు కోలగట్ల వీరభద్ర స్వామి, బొత్స అప్పల నరసయ్య, సంబ్డంగి వెంకట చినప్పలనాయుడు, బడ్డుకొండ అప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర సమచార , కేంద్ర విజిలెన్స్ కమిషన్ నియామకం

➢ మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదించిన పేర్లతో విభేదిస్తున్నట్టు రాహుల్ పేర్కొంటూ లిఖితపూర్వకంగా తన అసమ్మతి నోట్‌ను అందజేశారు. కాగా, ప్రస్తుతం సీఐసీలో ప్రధాన సమాచార కమిషనర్‌తో పాటు 8 కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 30,838 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి ముందు సీఐసీగా ఉన్న హీరాలాల్ సామరియా 65 ఏళ్లు పూర్తికావడంతో గత సెప్టెంబర్ 13న పదవీ విరమణ చేశారు. 2023 నవంబర్ 6న ఆయన సీఐసీగా నియమితులయ్యారు. కాగా, మే 21న సీఐసీ పోస్టుకోసం అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వడంతో 83 అప్లికేషన్లు వచ్చినట్టు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ అధికారులు తెలిపారు. సీఐసీలోని సమాచార కమిషనర్ ఖాళీలకు 161 అప్లికేషన్లు అందినట్టు ప్రభుత్వం తెలిపింది. నిబంధనల ప్రకారం, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 12(3) కింద చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ నియామకాలకు పేర్లను ప్రధాని సారథ్యంలోని కమిటీ ఎంపిక చేసి తమ సిఫార్సులను రాష్ట్రపతికి పంపుతుంది. రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత నియామక ఉత్తర్వులు జారీ అవుతాయి.

## ఇండిగో సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత

➢ మొదటి పేజీ తరువాయి

65.6శాతం నిర్వహిస్తుండగా, ఎయిర్ ఇండియా 25.7శాతం నిర్వహిస్తోందని కేరళ ఎంపి అన్నారు. భారతీయ విమానయాన రంగంలో 90శాతం కంటే ఎక్కువ ఇండిగో మరియు టాటా అనే ఈ ఇద్దరు బాస్‌లచే నియంత్రించబడుతున్నాయని అన్నారు. ఎయిరిండియా ప్రైవేటీకరణ విమానయాన సంస్థను మారుస్తుందన్న కేంద్ర ప్రభుత్వ హామీని ఆయన తోసిపుచ్చారు. భద్రత, సేవల నాణ్యత మరియు విమానాల నాణ్యత పరంగా, పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రభుత్వం రంగం పనికిరానిదని, ప్రైవేట్ సంస్థలు అద్భుతాలు సృష్టించగలవని మోడీ ప్రభుత్వం ఒక అపోహను సృష్టించిందని అన్నారు. ఇండిగో సంక్షోభాన్ని ఎయిర్ ఇండియా దోపిడీ చేస్తోందని అన్నారు. ఇండిగో సంక్షోభ సమయంలో టాటాకి చెందిన ఎయిర్ ఇండియా ప్రజలు పడుతున్న బాధ నుండి లాభం పొందుతోందని విమర్శించారు. 1500 కి.మీ కంటే ఎక్కువ దూరం ఉన్న మార్గాలకు విమాన చార్జీలను రూ.18,000కి పరిమితం చేస్తూ గత శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ.. అదే రోజు ఢిల్లీ-తిరువనంతపురం ఎకానమీ క్లాస్ టికెట్‌కు రూ.64,783 ధరను వసూలు చేసినట్లు బుధవారం ఉదయం గుర్తించానని అన్నారు. ప్రైవేట్ విమానయాన సంస్థలపై ప్రభుత్వానికి ఎటువంటి నియంత్రణ లేదన్న అంశాన్ని ఇది హైలెట్ చేస్తోందని అన్నారు. ఫ్డిటిఎల్ నిబంధనలను నీరుగార్చవద్దని, ఇండిగోకు మినహాయింపులు ఇవ్వద్దని రహీమ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ద్విధాధిపత్య మార్కెట్లో విమాన ఛార్జీలను నియంత్రించడానికి, ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి బలమైన వ్యవస్థను నియమించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## జనావాసాల్లో చిరుత దాడి..దాడిలో ఏడుగురికి గాయాలు

ముంబై,డిసెంబర్10 మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నగరంలో బుధవారం చిరుత సంచారం కలకలానికి దారి తీసింది. శివ్‌నగర్ ప్రాంతంలో జనావాసాల్లోకి చిరుత దూసుకురావడంతో స్థానికులు కంగారు పడిపోయారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ ఘటనలో సుమారు ఏడుగురు గాయపడ్డారు. అయితే, ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు ఉదయం 7.30 గంటలకు చిరుత సంచారం గురించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిందని హానరరీ వైల్డ్‌లైఫ్ వార్డెన్ అధికారి మీడియాకు తెలిపారు. దీంతో, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఆదేశాల మేరకు రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్.. ట్రాన్సిట్ ట్రీట్‌మెంట్ సెంటర్ బృందాన్ని ఘటనా స్థలానికి పంపించారు. ఉదయం 9.30 గంటల సమయంలో రంగంలోకి దిగిన సిబ్బంది చిరుతకు మత్తు మందు ఇచ్చి బంధించారు. గంటసేపట్లో ఈ ఆపరేషన్ పూర్తయ్యింది. అటవీ శాఖ సిబ్బంది చిరుతను ట్రాన్సిట్ ట్రీట్‌మెంట్ కేంద్రానికి తరలించారు. అది మగ చిరుత అని, సుమారు మూడేళ్ల వయసు ఉంటుందని తెలిపారు.ఇక ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. జనావాసాల మధ్యకు వచ్చిన చిరుత భవంతుల మధ్య దూకుతూ ఇబ్బంది పడింది.

## కడప మేయర్ సురేశ్ బాబుకు చుక్కెదురు

**ఎన్నిక జరపవద్దన్న పిటిషన్ కొట్టివేత**

**యథావిధిగా నేడు కడప మేరయర్ ఎన్నిక**

అమరావతి,డిసెంబర్10 కడప మాజీ మేయర్ కె.సురేష్‌బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కడప మేయర్ ఎన్నిక నిర్వహణ కోసం ఈనెల 4న రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీచేసిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ సురేష్ బాబు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయం వెల్లడించింది. మేయర్‌గా తనను తొలగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండగా నోటిఫికేషన్ జారీచేయడం చట్ట విరుద్ధమంటూ పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి గడువు 2026 మార్చిలో ముగుస్తుందన్నారు. కాలపరిమితి ముగియడానికి ఆరు నెలల ముందు ఎన్నిక నిర్వహించడానికి పురపాలక చట్టం నిబంధనలు అనుమతించవన్నారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని ప్రక్రియను నిలువరించాలని కోరారు. ఆరు నెలల ముందు ఎన్నిక నిర్వహించకూడదనే నిబంధన మేయర్ పదవి విషయంలో వర్తించదని ఎస్ఈసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. సభ్యుడి విషయంలో ఆ నిబంధన చెల్లుబాటు అవుతుందన్నారు. మేయర్ ఎన్నిక పరోక్ష ఎన్నిక అని తెలిపారు. ప్రక్రియను నిలువరించొద్దని కోరారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయస్థానం సురేష్ బాబు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కడప నగరపాలక సంస్థ మేయర్ ఎన్నిక కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 11న ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్న విషయం తెలిసిందే.

# ప్రభుత్వ వైద్యం-ప్రజల హక్కు




**మెట్రో ఉదయం (10-12-2025),తిరుపతి జిల్లా,నాగలాపురం**
సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండల కేంద్రంలోని టవర్ క్లాక్ కూడలిలో ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, మాజీ మంత్రివర్యులు, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు మరియు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి గారి సూచనలతో, నూకతోటి రాజేష్ గారి ఆధ్వర్యంలో జరుపుతున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం ముగింపు దశకు చేరుకుంది. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజలు ఇచ్చిన కోటి సంతకాల పత్రాలను బాక్సుల రూపంలో సేకరించి, వాటిని అధికారికంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నూకతోటి రాజేష్ గారు మాట్లాడుతూ"ప్రభుత్వ వైద్యం, వైద్య విద్య పేదల హక్కు. ఆరోగ్యశ్రీ సేవలు ఇప్పటికే చాలా చోట్ల దెబ్బతినగా, ఇప్పుడు మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేతుల్లోకి ఇవ్వాలనే ప్రయత్నం పేదలను మరింత దూరం చేస్తుంది. ఈ అన్యాయానికి వ్యతిరేకంగానే కోటి సంతకాల ఉద్యమం చేపట్టాం" అని పేర్కొన్నారు. తరువాత నూకతోటి రాజేష్ గారు నియోజకవర్గం తరపున సేకరించిన కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రంలోని నివాసంలో జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి గారికి అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరేంద్ర వర్మ,




అన్ని మండలాల అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కంబాల ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ...



**గోకవరం మెట్రో ఉదయం డిశంబర్ 10:**
విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస రావు చేపట్టిన సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. మూడు నియోజకవర్గాల పరిధి గ్రామాలలో వేలాది మందికి విద్య, వైద్య, ఆర్థిక పరంగా తన సేవలను అందిస్తున్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, తన వద్దకు సహాయం కోసం వచ్చే వారికి నిత్యం అయన చేసే దాన ధర్మాలు అనేకం. అయన చేసే సేవా కార్యక్రమంలో బియ్యం పంపిణీ కార్యక్రమం ఒకటి. ఆకలి బాధతో పేదవారు ఎవరు కూడా బాధపడకూడదనే సంకల్పంతో ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కంబాల శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాల గ్రామాల్లో



నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులు, భర్తను కోల్పోయి ఏ ఆధారం లేని మహిళ కుటుంబాలకు ప్రతి నెల వారి కుటుంబ సంఖ్యను బట్టి 15, 20, 25 కేజీల చొప్పున బియ్యం బస్తాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గత ఏడాదిన్నరగా ప్రతి నెల బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. డిశంబర్ నెలకు సంబంధించి ఆయా గ్రామాలలోని పేదలకు కంబాల శ్రీనివాసరావు సిబ్బంది, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, బియ్యాన్ని పంపిణీ చేసారు.

# రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ యధాతధంగా కొనసాగుతుంది

- **మంత్రి సుభాష్ కు సీఎం చంద్రబాబు నాయుడు హామీ**
- **ప్రజలు ఆందోళన చెందవద్దు మంత్రి సుభాష్**



**మెట్రో ఉదయం రామచంద్రపురం రామచంద్రపురం/అమరావతి. డిసెంబర్ 10:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ఆఫీస్ ) ఎట్టి పరిస్థితిలో యధాతధంగా రామచంద్రపురం కేంద్రంగా కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు హామీ ఇచ్చారు. బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గంలో ఉన్న పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని , ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యధావిధిగా అక్కడే పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం రైతాంగం సమస్యలపై మాట్లాడుతూ ధాన్యం సేకరణ, కొనుగోలు 50 కిలోమీటర్ల వరకూ అవకాశం కల్పించామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు రైస్ మిల్లర్లు అందరికీ అధికార యంత్రాంగం ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు.

## దళితుడి వైద్య ఖర్చులకు కంబాల పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం..



**గోకవరం మెట్రో ఉదయం డిశంబర్ 10:**
గోకవరం గ్రామం సంజీవ్ నగర్ కి చెందిన కందికట్ల సూరిబాబు గుండె సమస్యతో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చులు కోసం సహాయం చేయాలనీ కోరుతూ బంధువులు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు కార్యాలయం వద్దకు వచ్చారు. ఆయన అందుబాటులో లేనప్పటికీ రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు ఈ విషయాన్ని కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్లగా, స్పందించిన ఆయన తక్షణమే పదివేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. పదివేలు నగదును బాధితుడు కుటుంబ సభ్యులకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, నాగ రమేష్, వీరాంజలి, దోసపాటి సుబ్బారావు, ధార శ్రీను, నందూరి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి గోశాలకు పశుగ్రాశాన్ని తరలించిన జగ్గంపేట ఎమ్మెల్యే, టిడిపి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ..



**గోకవరం మెట్రో ఉదయం డిసెంబర్ 10**
తిరుమల గోశాలకు పసుగ్రాశాన్ని సమకూర్చడానికి రైతులు, ప్రజాలు ముందుకు రావాలని జగ్గంపేట శాసనసభ్యుడు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో రైతులు సేకరించిన ఎండి పశుగ్రాశాన్ని తిరుమల తిరుపతి దేవస్థాన గోశాలకు తరలించిన జగ్గంపేట ఎమ్మెల్యే , టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ .బుధవారం నాడు సాయంత్రం పశు గ్రాసంతో కూడిన 12 లారీలు తిరుపతి గోశాలకు జ్యోతుల నెహ్రూ ఈ లారీలను జెండా ఊపి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. శ్రీ శ్రీనివాస సేవా ట్రస్ట్ మరియు శ్రీ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పశుగ్రాసాన్ని సేకరిస్తున్నామని, గత వారంలో కొన్ని లారీల పశుగ్రాసాన్ని తరలించామని , లారీలు క్షేమంగా తిరుపతి చేరుకోవడం జరిగిందని, అదేవిధంగా ఈ 12 లారీలు కూడా శ్రీనివాసుని దయతో తిరుపతి క్షేమంగా కోరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వచ్ఛందంగా భాగస్వాములు కావడం, అదే విధంగా ఆయిల్ మాత్రమే తీసుకొని లారీ యజమానులు పశు గ్రాసాన్ని తిరుపతి చేరుస్తున్నారని వీరందరికి శ్రీ వెంకటేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని జ్యోతుల నెహ్రూ కోరుకున్నారు. అదేవిధంగా మిగతా రైతుల కూడా ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉంగరాల రాము గోకవరం మండల సొసైటీ చైర్మన్ సత్తిబాబు, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ ,తంటికొండ దేవస్థాన చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, పాలూరి బోసిబాబు, బద్దిరెడ్డి బాబి, దాసరి సీతారామకృష్ణ, గునిపే భరత్, కోట సత్యవతి, గళ్ళ రాము, నాగం వెంకటపతి,పైలా శ్రీనివాసరావు, బద్దిరెడ్డి రవి,ఎస్ బాబు, బొట్టా రామకృష్ణ, పోసిన ప్రసాద్, సిద్ధ పవన్ కుమార్, గుండా శివప్రసాద్, కోనా శివ నాయుడు, బలిజ నరసింహారావు, దిండి రాజు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- **అంగన్వాడీలవేతనాలు పెంపుదల చేయాలని డిసెంబర్ 12వ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా డిమాండ్స్ తెలియపరుస్తూ పల్లపట్ల సిడిపిఓ కార్యాలయంలో వినతి పత్రం...**



**నిజాంపట్నం:-డిసెంబర్ 10, (ఉదయం ప్రతినిధి):**
నిజాంపట్నం మండలం పరిధిలో పల్లపట్ల ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ అనసూయ కు వినతిపత్రం అందించటం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్లపట్ల ప్రాజెక్ట్ ఉపాధ్యక్షురాలు డి.బేబీరాణి మాట్లాడుతూ ధరలు పెద్ద ఎత్తున పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం వేతనాలు పెంపుదల చేయాలని,అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఆందోళనలో భాగంగా పల్లపట్ల ప్రాజెక్టు పరిధిలో వర్కర్లు,హెల్పర్లు డిసెంబర్ 12 తేదీ ఆందోళనలో పాల్గొంటున్నట్లు తెలిపారు, అంగన్వాడీలకు కనీసవేతనం రూ.26000లు ఇవ్వాలి,హెల్పర్ల ప్రమోషన్లకు నిర్ధిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలి, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలుచేయాలి,అన్ని యాప్లు కలిపి ఒకయాప్ మార్చాలి,ఎస్ఆర్ఎస్ రద్దు చేయాలి,గ్రాట్యూటీ అమలుకు గైడ్ లేన్స్ రూపొందించాలి,వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి,పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలి,లబ్దిదారులకు ఆయిల్, కందిపప్పు క్వాంటిటి పెంచాలి, మెనూచార్జీలు పెంచాలి,ఉచితంగా గ్యాస్ సరఫరాచెయ్యాలి,ప్రీ స్కూల్ బలోపేతం చేయాలి,ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి,5 సంవవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీసెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలి, ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలి అనే డిమాండ్స్ కోసం ధర్నాలో పాల్గొంటున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో పలపట్ల సెక్టార్ పరిధిలో యూనియన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యం పై కేసులు నమోదు

**విశాఖపట్నం ప్రతినిధి: డిసెంబర్ 10 (మెట్రో ఉదయం)**
పరవాడ మండలం ఏపీ ఈపీడీసీఎల్ ఈదులపాక బోనంగి సెక్షన్ పరిధిలో విద్యుత్ చౌర్యం పై కేసులు నమోదు చేశామని "విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి జి కే మూర్తి" తెలిపారు.ఈ మేరకు బుధవారం ఆయన ఈపి బోనింగి సెక్షన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పర్యవేక్షణ చేసి దేశపాత్రునిపాలెంలో ఒకటి, కలపాకలో రెండు చోట్ల విద్యుత్ చౌర్యం జరిగినట్లు గుర్తించి 3 విద్యుత్ చౌర్యం కేసులను నమోదు చేసినట్లు తెలిపారు.విద్యుత్తు చౌర్యానికి ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే విద్యుత్ చౌర్యం జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,అంకితభావంతో పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన సూచనలు చేశారు.

## మోడరన్ హైస్కూల్లో ఆనందంగా స్పోర్ట్స్ వీక్ ప్రారంభం



- **క్రీడాజ్యోతిని వెలిగించిన జీవి రావు.**

**మెట్రో ఉదయం రామచంద్రపురం**
రామచంద్రపురం పట్టణంలో ఎస్.ఎం.టి.జి.ఎం.డి.మోడరన్ హైస్కూల్ లో బుధవారం కోలాహలంగా స్పోర్ట్స్ వీక్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా క్రీడాజ్యోతిని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి. వి. రావు వెలిగించారు. అనంతరం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లుతో కలిసి స్పోర్ట్స్ వీక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పిఈటి శివకుమార్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించారు.అనంతరం జి. వి.రావు మాట్లాడుతూ... ప్రతి అకాడమిక్ ఇయర్ లో క్రమంతప్పకుండా స్పోర్ట్స్ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా, వారి అభిరుచికి అనుగుణంగా వివిధ ఆటల్లో ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... అత్యుత్తమ మార్కుల సాధనతో పాటు వివిధ క్రీడల్లో విద్యార్థులు నైపుణ్యం చాటుకునేందుకు స్పోర్ట్స్ వీక్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ.... విద్యార్థులకు క్రీడల పట్ల మక్కువ పెంచేలా స్పోర్ట్స్ వీక్ లో విభిన్న గేమ్స్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వై. రాజు, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోలాహలంగా కోటి సంతకాల సేకరణ

- ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు
- కోటి సంతకాల కార్యక్రమం లో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్...







**మెట్రో ఉదయం న్యూస్ డిసెంబర్-10 ప్రతినిధి గొంపా గోవిందు**
ప్రత్తిపాడు నియోజకవర్గం లో భారీగా తరలివచ్చి, పాల్గొన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు, బాణాసంచా పేలుళ్లతో, జై జగన్ నినాదాలతో దద్దరిల్లిన ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రం.కోటి సంతకాల పత్రాలను ప్రజల ముందు, మీడియా ముందు ప్రదర్శన ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రం నుండి కోటి సంతకాల పత్రాల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన ముద్రగడ పద్మనాభం, గిరిబాబు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం చేయడంతో పాటు, భారీగా తరలివచ్చి, కోటి సంతకాల వాహనం వెంబడి ర్యాలీలో పాల్గొన్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు, కార్యక్రమం లో జడ్పీటీసీ గొల్లు చిన్నదివాణం,అంగూరిలక్ష్మీశివ కుమారి, చింతకాయల సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, రాయిప్రసాద్,నాయకులు, కార్యకర్తలు పాలుగోన్నారు.

## చేతికి ఎముక లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నారు...

- చెక్కుల పంపిణీలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్...
- 27 మందికి రూ.17.78 లక్షల చెక్కుల పంపిణీ...
- కూటమి అధికారంలోకి వచ్చాక అనేక దఫాలుగా కొట్లాది రూపాయల చెక్కుల పంపిణీ....





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 10: మెట్రో ఉదయం ప్రతినిధి**
కూటమి అధికారంలోకి వచ్చాక సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతికి ఎముక లేనట్లుగా దరఖాస్తు చేసుకున్నవారందరికీ అందిస్తున్నారని, ఇందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లుకాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్, అప్పలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారిందని వ్యాఖ్యానించారు. మన ప్రభుత్వంలో ఇప్పటికే అనేక దఫాలుగా కోట్లాది రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు.పేదలందరికీ న్యాయం చేస్తున్నామన్నారు. మరికొన్ని చెక్కులు మంజూరు అయినట్లు సీఎం కార్యాలయం నుంచి సందేశం వచ్చిందని త్వరలోనే వాటిని సైతం పంపిణీ చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పైన మన నియోజకవర్గంపైన అభిమానంతో పంపిన దరఖాస్తులన్నీ ఆమోదిస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిలీఫ్ ఫండ్ అందుతుందని వ్యాఖ్యానించారు. బుధవారం నియోజవర్గంలోని 27 మందికి 17 లక్షల 78 వేల రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, తోట గాంధీ, నీలం శ్రీను, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, పాఠంశెట్టి రవి, కుంచే తాతాజీ, జ్యోతుల రాంబాబు, ఎస్ బాబు, రాయి సాయి, నలమహారాజు, బుసాల విష్ణు, బాలనాగు, కురుకూరి చౌదరి, తదితరులు పాల్గొన్నారు

## డిశంబరు 11 నుండి అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్ర ప్రారంభం




**విశాఖపట్నం ప్రతినిధి: డిసెంబర్ 10 (మెట్రో ఉదయం)**
గాజువాక పాతకర్నవానిపాలెం బిజేపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కరణంరెడ్డి నరసింగరావు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా బిజేపి రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్ర జరుగుతుందని అన్నారు. ఈ యాత్ర డిశంబరు నెల 11 న దర్మవరం నుండి ప్రారంభమై డిసెంబర్ 25 న అమరావతిలో ముగుస్తుందని అన్నారు. ప్రతి జిల్లాలో భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆయా జిల్లాల్లో వున్న కూటమి మంత్రులు యంపిలు,శాసనసభ్యులు , నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. ఈ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



## గర్భిణీ మహిళల హక్కులే అసలు మానవ హక్కులు

**జాతీయ మానవ హక్కుల దినోత్సవానికి రంపచోడవరం నుంచి గట్టి సందేశం**




**రంపచోడవరం డిసెంబర్ 10 :- (మెట్రో ఉదయం న్యూస్ ప్రతినిధి)**
జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో మానవత్వం మాటల్లో కాదు, కార్యాచరణలో కనిపించింది. జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.వి. లక్ష్మి ఆదేశాల మేరకు, జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మెహర్ బాబా గౌడు ఆధ్వర్యంలో రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మహిళల కోసం విస్తృత సేవా కార్యక్రమం నిర్వహించారు.గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు ఎదుర్కొంటున్న ఆహార, ఆరోగ్య ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపకల్పన చేశారు. గర్భిణీ మహిళల ఆరోగ్యం కాపాడటమే భవిష్యత్ తరాల రక్షణ అని భావించి, వారికి పోషకాహారం అందించే రొట్టెలు, పళ్ళు అలాగే చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జి రెడ్డి మరియు మాజీ సీనియర్ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు తమ చేతుల మీదుగా గర్భిణీ మహిళలకు అవసరమైన సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మానవ హక్కుల దినోత్సవం అంటే కేవలం సభలు, నినాదాలకు పరిమితం కాదు. బాధలో ఉన్నవారికి అండగా నిలబడడమే నిజమైన మానవ హక్కుల పరిరక్షణ" అని స్పష్టంచేశారు. మరింతగా, దేవీపట్నం రైతు అధికార ప్రతినిధి దాకారుపు సత్యనారాయణ, అలాగే కొత్తపల్లి అన్నా చేతుల మీదుగా మరికొందరు గర్భిణీ మహిళలకు సహాయ సామగ్రి పంపిణీ చేయబడింది. సమాజంలోని వివిధ వర్గాల ప్రతినిధులు భాగస్వాములై ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం గమనార్హం.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు చురుకుగా పాల్గొన్నారు. గర్భిణీ మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, పోషకాహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రత్యేకంగా గిరిజన, వెనుకబడిన ప్రాంతాల మహిళలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని స్థానికులు అభిప్రాయపడ్డారు. జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని కార్యాచరణతో కూడిన సేవా దినంగా మార్చిన ఈ కార్యక్రమం ప్రజల మనసులను తాకింది.




## ఏజెన్సీలో బాల్యవివాహాలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉంది

**తాసిల్దారు పి.బాలాజీ.**




**రంపచోడవరం, డిసెంబర్ 10 :- (మెట్రో ఉదయం న్యూస్ ప్రతినిధి)**
ఏజెన్సీలో బాల్యవివాహాలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం తాసిల్దార్ పి. బాలాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయలో తాసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్ . సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, ఐసిడీఎస్డియాస్ సిడిపిఓ కె. ఉమా బాల్య వివాహాలు నిర్మూలించే విధంగా అంగన్వాడి సూపర్వైజర్లతో, అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన అంగన్వాడి టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం తాసిల్దార్ పి. బాలాజీ మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రతి గ్రామంలో బాల్యవివాహాలు నిర్మించాలని ఆయన అన్నారు. బాలల పరిరక్షణ, బాలల సమస్యలు, సైబర్ సెక్యూరిటీపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. బాల్య వివాహాల రహిత ప్రదేశ్గా మనందరం కలిసి తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. రంపచోడవరం ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి బాలిక చదువుపై దృష్టి పెట్టే విధంగా వారి అభివృద్ధికి మన వంతు తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు నిర్మూలించుటకు ఆయా గ్రామ ప్రజలతో స్నేహపూరితముగా ఉండాలని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ బాల్యవివాహాలు ఎక్కడైనా జరిపించిన పాల్గొన్న అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నాయని అని ఎవరైనా తెలిపిన యెడల వెంటనే స్పందించి బాల్యవివాహాలు జరగకుండా నిలుపుదల చేస్తామని ఆయన అన్నారు. రంపచోడవరం సిడిపిఓ కె.ఉమా మాట్లాడుతూ రంపచోడవరం, దేవి పట్టణం మండలల పరిధిలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుచున్నావని తెలిసిన వెంటనే సంబంధిత సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు మా దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. ప్రతి బాలిక చదువుపై దృష్టి పెట్టి మీ కాళ్ళ మీద నిలబడినప్పుడు పెళ్లిళ్లు చేసుకుంటే మంచిదని ఆమె అన్నారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం మహిళకి 18 సంవత్సరాలు, పురుషులకి 21 సంవత్సరాలు వయసు వచ్చినపుడు మీ మీ తల్లిదండ్రులను ఒప్పించి పెండ్లి చేసుకోవాలని ఆమె అన్నారు. బాల్యవివాహాలు చేయడం అదేవిధంగా పాల్గొనడం చట్టరీత్యా నేరం అని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు బాల్యవివాహాలు నిర్మూలిద్దాం బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దం అని అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఉద్యమ ఆధార్ ద్వారా గుర్తింపు

**ఎపిఎమ్ త్రినాధమ్మా**







**మెట్రోఉదయంన్యూస్ డిసెంబర్-10 ప్రతినిధి గొంపా గోవిందు**
ఉద్యమ రిజిస్ట్రేషన్ అనేది భారతీయ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు ప్రభుత్వం నుండి ప్రత్యేక గుర్తింపు మరియు అధికారిక గుర్తింపు పొందడానికి ఉచిత, ఆన్‌లైన్ ప్రక్రియ. ఇది మునుపటి ఉద్యోగ్ ఆధార్ వ్యవస్థను భర్తీ చేసింది మరియు పెట్టుబడి మరియు టర్నోవర్ ప్రమాణాల స్వీయ-ప్రకటనపై ఆధారపడి ఉంటుంది, ఈ ప్రక్రియ పూర్తిగా డిజిటల్ మరియు కాగిత రహితంగా ఉంటుంది. రుణాలు, సబ్సిడీలు మరియు ప్రభుత్వ పథకాల వంటి ప్రయోజనాలను పొందేందుకు ఈ రిజిస్ట్రేషన్ అవసరం. ఉద్యమం రిజిస్ట్రేషన్ యొక్క ముఖ్య లక్షణాలుఉచితం మరియు ఆన్‌లైన్: ఈ మొత్తం ప్రక్రియ ఉచితం మరియు ఆన్‌లైన్‌లో పూర్తి చేయవచ్చు ఉద్యమం రిజిస్ట్రేషన్ పోర్టల్. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమయంలో ఎటువంటి భౌతిక పత్రాలను అప్‌లోడ్ చేయవలసిన అవసరం లేదు.ఇది ప్లాంట్ మరియు యంత్రాలు లేదా పరికరాలలో సంస్థ యొక్క పెట్టుబడి మరియు దాని టర్నోవర్ యొక్క స్వీయ-ప్రకటనపై ఆధారపడి ఉంటుంది.పూర్తయిన తర్వాత, ఒక సంస్థ డైనమిక్ కోడ్‌తో కూడిన "ఉద్యమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్"ని అందుకుంటుంది, ఇది ఒక ప్రత్యేక గుర్తింపు మరియు రిజిస్ట్రేషన్ రుజువును అందిస్తుంది.ప్రభుత్వ ప్రయోజనాలు: రిజిస్ట్రేషన్ రుణాలు, సబ్సిడీలు, ప్రభుత్వ టెండర్లు మరియుకొనుగోలుదారుల నుండి ఆలస్యమైన చెల్లింపుల నుండి రక్షణ వంటి వివిధ ప్రభుత్వ ప్రయోజనాలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. ఎలా నమోదు చేసుకోవాలిఅధికారిక ఉద్యమం రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను సందర్శించండి.మీ వ్యవస్థాపక స్థితిని ఎంచుకోండి.ధృవీకరణ కోసం మీ ఆధార్మరియు పాన్ వివరాలను నమోదుచేయండి. బ్యాంకా? తా వివరాలు మరియు వ్యాపార చిరునామా వంటి ఇతర అవసరమైన సమాచారాన్ని అందించడం జరుగుతుంది అని ఎపిఎమ్ వెంకటలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమం లో చిన్న తరహా పరిశ్రమ మహిళలు, డ్వాక్రా మహిళలు పాలుగోన్నారు.

## అభివృద్ధికి దిక్సూచిగా కూరపాటి శంకర్ రెడ్డి

**మెట్రో ఉదయం. డిసెంబర్.10**
తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి, ఈ ప్రాంత అభివృద్ధి దిశగా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తనదై పంథాలో దూసుకెళ్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తున్న శంకర్ రెడ్డి కి పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో అనతికాలంలోనే మంచి గుర్తింపు ఆదరణ లభించదని చెప్పవచ్చు. బుధవారం వరదయ్యపాళెం మండలంలోని కువ్వాకొల్లి గ్రామంలో పంచాయితీ భవణ నిర్మాణానికి నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి శంకర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించిన మేరకు నియోజకవర్గ



అభివృద్ధికి రాజీ లేకుండా కృషి చేస్తామని పెర్కొన్నారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, అర్హులం దరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. వరదయ్యపాలెం మండలం టిడిపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణంలో హోరెత్తించిన సంతకాల సేకరణ ఉద్యమం..

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయండి
- దక్షిణ వైసీపీ కార్యాలయం నుండి బారీగా బైక్ ర్యాలీ
- జిల్లా కార్యాలయానికి ప్రతులను చేరవేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి.





ప్రభుత్వ పేదల వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను తక్షణమే నిలుపుదల చేయాలంటూ చేస్తున్న సంతకాల సేకరణ ఉద్యమం దక్షిణంలో హోరెత్తించింది. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమం ముమ్మరంగా సాగింది. 14 వార్డులలో కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు సీనియర్ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించి సహకరించిన 60,000 సంతకాల ప్రతులను ఆశీలమెట్ట వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో జిల్లా పార్టీ కార్యాలయానికి భారీగా బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి పనులు భూస్థాపితం చేయాలన్న చంద్రబాబు కుట్రతో 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వల్ల వాటికి అనుబంధంగా ఉండే బోధన ఆసుపత్రులలో పేదలకు పూర్తిస్థాయిలో ఉచిత వైద్యం అందదని చెప్పారు. ఇంకా రోగనిర్ధరణ అలాగే ఇన్ పేషెంట్ మెడిసిన్స్ కి చార్జ్ చేస్తారని ఆరోపించారు. ఇదిలా ఉండగా మరో వైపు రాష్ట్రం పెద్ద సంఖ్యలో మెడికల్ సీట్లు కోల్పోతుందని తెలిపారు. గత ఏడాది 750 ఎంబిబిఎస్ సీట్లు సమకూర్చాల్సి ఉన్న చంద్రబాబు ప్రభుత్వ కక్ష పూర్తి విధానాలతో 700 సీట్లు కోల్పోయామని పేర్కొన్నారు. 2025 – 26 లో 1750 సీట్లు, అలా మొత్తం 2450 మెడికల్ సీట్లు మన పిల్లలు కోల్పోతున్నారని తెలియజేశారు. 1947 నుంచి 2022 వరకు రాష్ట్రంలో కేవలం 11 మెడికల్ కాలేజ్ మాత్రమే ఉన్నాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి హోదాలో జగన్ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం ఒక చరిత్రగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం పి పిపి పేరిట డ్రామాలు ఆడుతోందని ప్రజలకు అర్థమైందని వివరించారు. వైయస్ జగన్ ప్రభుత్వం హయాంలోనూ 7 మెడికల్ కాలేజ్ నిర్మాణం పూర్తికాగా అయిదు కాలేజీలో అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయి అని చెప్పారు. మరో 10 కాలేజీల నిర్మాణ పనులు వివిధ దశలలో ఉన్నట్లు వెల్లడించారు. వైయస్సార్సీపి ప్రభుత్వం దిగిపోయేసరికి వాటిలో దాదాపు రూ. 3 వేల కోట్ల విలువైన పనులు జరిగినట్లు పేర్కొన్నారు. కొత్త మెడికల్ కాలేజీల కోసం ఏటా రూ. 1000 కోట్ల చొప్పున అయిదు ఏళ్ళు వ్యయం చేస్తే చాలని, కానీ ప్రభుత్వం ఆ దిశలో ఆలోచన చేయకుండా, పి పి పి పేరుతో ప్రైవేటీకరణ పై ఏకపక్ష నిర్ణయం తీసుకుందని ధ్వజమెత్తారు. వీటన్నిటి నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తిచేసి అన్నిటిని ప్రభుత్వం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోలా గురువులు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, జిల్లా అధ్యక్షులు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, దక్షిణ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ కోటి సంతకాల సేకరణపై ఎమ్మెల్యే డా!! ముక్కు ఉగ్రనరసింహారెడ్డి విమర్శలు.





కనిగిరి మెట్రో ఉదయం::: డిసెంబర్ 10

అమరావతి మైదానం లో బుధవారం విలేకర్ల సమావేశం కోటీ సంతకాల సేకరణ చేపట్టడాన్ని వైసీపీ చేస్తున్న తీరు విడ్డూరంగా ఉందని కనిగిరి ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తీవ్రంగా విమర్శించారు. అధికారంలో ఉన్న అయిదేళ్ల కాలంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి పనులను పూర్తిగా విస్మరించిన వైసీపీ, ఇప్పుడు సంతకాల సేకరణ పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రశ్నిస్తూ "ట్రిపుల్ %ఞ, చీ×ఫ్గీ%, నడికుడి%–%సృతపల్లి రైలుమార్గం, %ూఎ% రోడ్డు, కనిగిరి బైపాస్%ౌ% ఇవన్నీ అప్పుడు అధికారంలో ఉన్నప్పుడే ఎందుకు పట్టించుకోలేదు?" "ప్రజల సమస్యలు పెరిగినప్పుడు ఎందుకు స్పందించలేదు? అప్పుడే కోటి సంతకాలు ఎందుకు చేపట్టలేదు?" అంటూ వైసీపీపై మండిపడ్డారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం తమ ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విమానయాన సంస్థలను గుత్తా ధిపత్యాన్ని గాటిలో పెడుతున్న కేంద్రమంత్రి: మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



విశాఖపట్నం ప్రతినిధి: డిసెంబర్ 10 (మెట్రో ఉదయం)

ఇండిగో ఎయిర్లైన్స్ సంక్షోభాన్ని కేంద్ర విమానయన శాఖ మంత్రివర్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు ను బాధ్యుడను చేయడం ప్రతిపక్ష కాంగ్రెస్ వైసిపి రిపబ్లిక్ టీవీ జర్నలిస్టు అరబిందో స్వామి తదితరులు విమర్శలు చేయడం వారి అజ్ఞానానికి అనాలోచితంగా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు తీవ్ర స్వరంతో ఖండించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు విమానాల రద్దు ఇండిగో యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని, ప్రయాణికులకు అసౌకర్యాన్ని చింతిస్తూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ప్రయాణికులకు చేయించి ప్రయాణికులు స కాలంలో చెల్లించిన టిక్కెట్ల సొమ్మును ఇండిగో సంస్థకు చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేశారని, 610 కోట్లు విమానాలు రద్దు చేసినందుకు వారి బ్యాగేజ్ వారికి అందించే విధంగా తగు చర్యలు తీసుకున్నారని ఉభయ పార్లమెంట్ సభలను ఉద్దేశించి తన నీతిని నిజాయితీని తన శాఖ పరిధిలో ఉన్న ప్రైవేటు యాజమాన్యాలు అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టి లోపాలను ఎత్తిచూపి వారికి నోటీసులు జారీ చేశారని నాగ జగదీష్ అన్నారు. ప్రైవేట్ సంస్థ చేసిన తెప్పిదనానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎలా బాధ్యత చేస్తారని నాగ జగదీష్ అన్నారు. సదరు విషయంపై సకాలంలో స్పందించినందుకు ప్రధాని మోడీ రామ్మోహన్ నాయుడును అభినందించారని గుర్తు చేశారన, డిజిసిఏ నిబంధనలను పాటించాలని గతంలో ఇండిగో సంస్థకు విమానశాఖ తెలియజేసినప్పటికీ, సంస్థ అత్యాశకు పోయి దేశంలో ఎక్కువ సర్వీసులు నడపాలని ఉద్దేశంతో పైలెట్ రిక్రూట్మెంట్ చేసుకోకుండా, ఉన్నవారితోనే నడిపే ప్రయత్నం చేయడం ఈ సంక్షోభం ఏర్పడిందని, దీన్నే కేంద్రమంత్రి కి అంటగట్టడం, దక్షిణాది రాష్ట్రాలకు చెందిన మంత్రి కావడం వల్ల, తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేస్తూ, పార్లమెంట్లో అనర్గంగా తెలుగు హిందీ ఇంగ్లీష్ భాషల్లో ప్రావీణ్యత పొంది, ప్రతి అంశం మీద అవగాహనతో ప్రతిపక్షాలను ఎదుర్కోవడం, వీటిని సహించలేని వారు కాంగ్రెస్ వైసిపి అరబిందో గో స్వామి విమర్శలు చేయడం వారి అజ్ఞానానికి నిదర్శమని నాగ జగదీష్ అన్నారు. ఈ సంక్షోభానికి తెర తీయడానికి ఇండిగో సంస్థపై కేంద్ర ప్రభుత్వం చర్యలకు దిగిందని, శీతాకాలానికి సంబంధించి ఆ సంస్థకు కేటాయించిన సర్వీసులలో పది శాతం కోత పెట్టిందని, ఈ సర్వీసులను ఇతర విమానయాన సంస్థలకు కేటాయించారని నాగ జగదీష్ అన్నారు. ఈ సంక్షోభ ఈ సంక్షోభాన్ని ఆసరాగా తీసుకొని ఇండిగో సంస్థ అనేక రూట్లో గతంలో కంటే డబల్ రేట్లు పెంచేసి ప్రయాణికులపై ఆర్థిక భారం మోపారని, దీనిపై చర్యలు తీసుకొని గతంలో మాదిరిగానే ప్రయాణ టికెట్లు రేట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు. కోట్ని రామకృష్ణ మల్ల గణేష్ సాలాపు నాయుడు విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పంచకర్ల ప్రసాద్



విశాఖపట్నం ప్రతినిధి: డిసెంబర్ 10 (మెట్రో ఉదయం)

పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామ పంచాయతి హనుమాన్ కాలనీ లో 20 కేఎల్ (20,000 లీటర్ల కెపాసిటీ) వాటర్ ట్యాంకు శంకుస్థాపన కార్యక్రమం పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండల ఇంచార్జి పంచకర్ల ప్రసాద్ చేతులమీదుగా బుధవారం జరిగింది. ఎన్ టి పి సి యాజమాన్యంతో అభివృద్ధి కార్యక్రమాల కోసమై చర్చించి, ఈ వాటర్ ట్యాంకు కొరకు నిధులు మంజూరు చేయించినందుకు గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు ని పంచకర్ల ప్రసాద్ అభినందించి, సాళువ తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల ఉపాధ్యక్షులు పైలా సత్యనారాయణ (బొబ్బిలి), పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు , జనసేన పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ బుగిడి రామ గోవింద రావు, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు వెన్నెల నర్సింగరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆర్ కళ్యాణ్, రెడ్డి శ్రీను, కటారి నూకరాజు, బండారు నాయుడు, పైలా సన్యాసినాయుడు, కటారి నాయుడు, మాజీ వైస్ ప్రెసిడెంట్ వెన్నెల అయ్యబాబు, పైల సన్యాసిరావు (గబాలు), పైల రేగారావు, వెన్నెల శశి, వెన్నెల సూరిబాబు, మండల మహిళా అధ్యక్షురాలు పైలా వరలక్ష్మీ, గొంప మారునాయుడు పాల్గొనడం జరిగింది. వెన్నెలపాలెం గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న పెందుర్తి ఎమ్మెల్యే లిపంచకర్ల రమేష్ బాబు కి గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# నియోజకవర్గాల నుండి జిల్లా కేంద్రాలకు చేరిన కోటి సంతకాల పత్రాలు ...



పార్టీ అధ్యక్షులు గౌరవ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి. ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "కోటి సంతకాలు" కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లా నలుమూలల నుండి సేకరించిన సంతకాల పత్రాలను ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో అందజేశారు. విశాఖపట్నం ఉత్తరం నియోజకవర్గం సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో నరసింహా నగర్ పోర్ట్ స్టేడియం వెనుక గేటు నుండి జిల్లా పార్టీ కార్యాలయం వరకు 95,500 సంతకాల పత్రాలు తీసుకువచ్చి అందజేయడం జరిగింది. విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు గారి ఆధ్వర్యంలో హెచ్.బి. కొలనీలోని పార్టీ కార్యాలయం నుండి 83,000 సంతకాల పత్రాలు అందజేశారు. గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్ నుండి 65,000 పత్రాలు జిల్లా పార్టీ కార్యాలయానికి తీసుకువచ్చారు. విశాఖపట్నం దక్షిణం నియోజకవర్గం సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ గారి ఆధ్వర్యంలో అశీల్ మెట్ట %–% ఆశోక్ నగర్ పార్టీ కార్యాలయం నుండి 60,000 పత్రాలు అందజేశారు. భీమిలి నియోజకవర్గంసమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారి ఆధ్వర్యంలో కుమార్తె సిరిసహస్ర(సిరిమ్మ) నిర్వహణలో 60,000 పత్రాలు అందజేశారు. విశాఖపట్నం పశ్చిమం నియోజకవర్గం సమన్వయకర్త మళ్ల విజయ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి 52,000 పత్రాలు జిల్లా పార్టీ కార్యాలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె కె రాజు గారు మాట్లాడుతూ మా నాయకుడు గౌరవ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా విశాఖ జిల్లా లో చేపట్టిన సంతకాల సేకరణకు , ప్రజలు, విద్యార్థులు,మేధావుల నుండి అనూహ్య స్పందన లభించిందని అన్నారు.. జిల్లాలో ఎక్కడ సంతకాల సేకరణ కార్యక్రమం పెట్టిన స్వచ్ఛందంగా ప్రజల తరలివచ్చి ప్రభుత్వం డిగ్రీ కాలేజీలు ప్రైవేట్ కరణ కు వ్యతిరేకంగా సంతకాలు చేశారని , కూటమి ప్రభుత్వంపై ఇంతా తక్కువ కాలం లో ప్రజల నుండి వ్యతిరేకత ఎంత ఉందో తెలియజేయడానికి ఇది ఒక ఉదాహరణ అన్నారు.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా విశాఖ జిల్లా లో ప్రజలు, మేధావులు విద్యార్థులు నుండి ఇంత పెద్ద సంఖ్యలో సంతకాలు సేకరించిన నియోజకవర్గ సమన్వయ కర్తలకు ,మాజీ ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు , కార్పొరేటర్లకు, వార్డు అధ్యక్షులకు, జిల్లా, నియోజకవర్గాల అనుబంధ సంఘల అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు ,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమలో మాజీ శాసన సభ్యులు తైనాలవిజయ కుమార్ ,చింతలపూడి వెంకట రామయ్య, నియోజక పరిశిలకులు, చింతకాయల సన్యాసి పాత్రుడు, కేంద్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు కోలా గురువులు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు గోలగాని హరి వేంకట కుమారి (మాజీ మేయర్) , బాణాల శ్రీనివాసరావు (ఫ్లోర్ లీడర్) డా. సిఎంఏ జహీర్ అహ్మద్ , పిన్నమరాజు సతీష్ , రాష్ట్ర పార్టీ అధికారిక ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు బొల్లావరపు జాన్ వెస్లీ , పెర్లా విజయ్ చందర్ , రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యనిర్వాహక అధ్యక్షుడు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్ , జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నడింపల్లి కృష్ణరాజు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లు శంకర్ రావు బాకి శ్యామ్ కుమార్ రెడ్డి , జిల్లా పార్టీ కోశాధికారి కటారి అనిల్ కుమార్ రాజు , జిల్లా పార్టీ అధికారిక ప్రతినిధులు పల్లా దుర్గారావు , దొడ్డి రామనాథ్ , బి.ఎస్. కృష్ణ (ఆల్ఫా కృష్ణ) , జోనల్ అనుబంధ విభాగం అధ్యక్షులు అంబటి నాగ వినాయక శైలేష్ , ముట్టి సునీల్ కుమార్ జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు ఉరుకుటి రామచంద్రరావు , పెడాడ రమణి కుమారి , బొని శివ రామకృష్ణ , బర్కత్ అలీ , కర్రి రామ రెడ్డి , శ్రీదేవి వర్మ పినంత్స , సకలభక్తుల ప్రసాద్ రావు , దేవరకొండ మార్కండేయులు , బొండ ఉమా మహేశ్వరరావు , జీలకర్ర నాగేంద్ర , మెరువు గణేష్ , కార్పొరేటర్లు, %గాజ, వీూా%, మండలం , వార్డు అధ్యక్షులు , రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీ సభ్యులు, వార్డు వార్డు కమిటి మరియు అనుబంధ కమిటీలు , పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ పైలాకు ఉత్తరాంధ్ర బీసీ నాయకులు కృష్ణం నాయుడు నివాళులు



విశాఖపట్నం ప్రతినిధి: డిసెంబర్ 10 (మెట్రో ఉదయం)

పరవాడ మాజీ ఎమ్మెల్యే, ప్రజల మనిషి స్వర్గీయ పైల అప్పలనాయుడు ( నాయుడు బాబు) 21 వ వర్ధంతిలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కూండ్రపు కృష్ణం నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరవాడ సంతబైల వద్ద గల స్వర్గీయ పైలా కాంస్య విగ్రహానికి మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు బండారు శ్రావణ్ మరియు పైలా మనవడు సాయి అప్పలనాయుడుతో కలిసి కృష్ణం నాయుడు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వర్గీయ పైలా కుటుంబంతో తన తండ్రి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వర్గీయ కూండ్రపు ఎర్ర ముత్యాలయ్యకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా పరవాడ ప్రాంతానికి స్వర్గీయ పైలా చేసిన సేవలు చిరస్మరణీయమని,విలువలు విశ్వసనీయతే తన నిజమైన ఆస్తిగా, ప్రజల మనిషిగా నేటికీ ప్రజల గుండెల్లో పైలా సజీవంగా ఉన్నారని కృష్ణం నాయుడు కొనియాడారు.

## కోటి సంతకాల సేకరణలో చంద్రగిరి ఫస్ట్ ..!

- 116 గ్రామ పంచాయతీలు 1,16,000 సంతకాలు
- తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంకు చేరిన ప్రతులు
- తుమ్మలగుంట నుంచి ప్రత్యేక వాహనంలో తరలింపు



**తిరుపతి రూరల్ డిసెంబర్ 10 (మెట్రో ఉదయం న్యూస్)**
తిరుపతి జిల్లా ,చంద్రగిరి నియోజకవర్గం, రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రవైటేకీరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో చంద్రగిరి నియోజకవర్గం ఫస్ట్ ప్లేస్ దక్కించుకుంది. మూడు రోజులకు ముందుగానే (ఈనెల 8వ తేదీ ఆదివారం) కోటి సంతకాల సేకరణకు సంబంధించిన ప్రతులను మండలాల నుంచి తీసుకువచ్చి నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అప్పగించారు. అనంతరం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కష్టపడి సంతకాలు సేకరించిన వారందరికీ ఆత్మీయ విందును ఏర్పాటు చేసి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. అనంతరం మండలాల వారీగా సేకరించిన సంతకాల ప్రతులను ప్రత్యేకంగా తయారు చేయించిన అట్టపెట్టెల్లో పెట్టి సీల్ వేయించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు బుధవారం తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంకు ప్రత్యేక వాహనంలో తరలించారు. తిరుపతి పద్మావతీపురంలోని జిల్లా పార్టీ కార్యాలయంకు తీసుకువెళ్లిన చంద్రగిరి నియోజకవర్గ కోటి సంతకాల ప్రతులను జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డికి అప్పగించారు. అయితే ఈ అప్పగింత కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు అందుబాటులో లేనందున హాజరుకాకపోవడంతో స్థానిక పార్టీ నేతలు తీసుకువెళ్లి జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డికి అప్పగించారు.

**116 పంచాయతీలు 1,16,000 సంతకాలు..**

చంద్రగిరి నియోజకవర్గంలోని 116 గ్రామ పంచాయతీలు, 108 గ్రామ సచివాలయల పరిధిలోని పల్లెల్లో కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని స్థానిక పార్టీ నేతలు ప్రతి ఇంటికీ తీసుకు వెళ్లారు. చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడం వల్ల కలిగే ఇబ్బంది, జరిగే నష్టాలను వివరించి వారి నుంచి సంతకాలు సేకరించారు. రాజ్యాంగ బద్ధంగా గవర్నర్‌ను కలసి ప్రభుత్వం తీసుకున్న ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ఒత్తిడి తీసుకువచ్చేందుకు వైఎస్‌ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఇచ్చిన ఒకేఒక్క పిలుపుతో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సంతకాలు పెట్టి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో ఏ నియోజకవర్గం చేయనంతగా చంద్రగిరి నుంచి అత్యధిక సంతకాలు సేకరించి అందించడంతో భూమన కరుణాకర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలను అభినందించారు.

## శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో ప్రసన్న కూచిపూడి వారి నృత్య ప్రదర్శన





**విశాఖపట్నం ప్రతినిధి: డిసెంబర్ 10 (మెట్రో ఉదయం)**
విశాఖపట్నంలో శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం కళావేదికపై ప్రసన్న కూచిపూడి నాట్య కళాశాల సంతోషిమాత గుడి సినిమా హాల్ జంక్షన్ పరవాడ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన మంగళవారం రాత్రి అద్భుతంగా జరిగింది. అనంతరం కళాకారులకు అమ్మవారి ప్రసాదం జ్ఞాపికలు బహుకరించారు. ఈ యొక్క కార్యక్రమంలో విశ్వనాథ శాస్త్రి%డ% ప్రసన్న దంపతులను ఆలయం తరఫున ఘనంగా సన్మానించారు.

## ఎముకల ఆరోగ్యానికి..



సగ్గు బియ్యంలో ఉండే క్యాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు వీటిని రోజూ తింటుంటే ఉపయోగం ఉంటుంది. ఎల్లప్పుడూ నీరసంగా, అలసటగా, బద్దకంగా ఉండేవారు కూడా సగ్గుబియ్యాన్ని తింటుండాలి. దీని వల్ల శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. జ్వరం వచ్చిన వారికి ఆహారం తినాలనిపించదు. అలాంటి వారు సగ్గు బియ్యాన్ని జావగా తయారు చేసుకుని తాగుతుంటే ఎంతో శక్తి లభిస్తుంది. నీరసం తగ్గిపోతుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. సగ్గు బియ్యాన్ని తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. రోజూ తింటుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. ఇక సగ్గు బియ్యం గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 80 వరకు ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరుగుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు సగ్గుబియ్యాన్ని తినకూడదు. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ దీన్ని తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి

- భారత కేంద్ర ఆర్థిక మంత్రిని అభ్యర్థించిన..
- వైసిపి పార్టీ ఎంపీల ప్రతినిధి బృందం..
- హాజరైన మన అరకు పార్లమెంట్ సభ్యురాలు. డా.గుమ్మ తనూజరాణి



**భారత రాజధాని (న్యూఢిల్లీ)**
దేశంలోని ఏ ప్రాంతంలోనూ ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరించాల్సిన అవసరం లేదని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్యం మరియు విద్యకు ద్రోహం.. వైయస్ఆర్‌సిపి ఎంపీలు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడానికి టిడిపి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమైన ప్రజారోగ్య సేవలను బలహీనపరుస్తుంది, కావున దయచేసి జోక్యం చేసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని ఇందుమూలముగా భారత ఆర్థిక మంత్రి మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి, శ్రీమతి నిర్మలా సీతారామన్ గారికి నేడు మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించిన వైయస్ఆర్‌సిపి ఎంపీలు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అనేక వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలనే నిర్ణయం జిల్లాలలో విస్తృత ఆందోళన మరియు ప్రజా నిరసనలకు దారితీసింది. ఈ చర్య ఇటీవలి సంవత్సరాలలో సాధించిన గణనీయమైన ప్రజారోగ్యం మరియు విద్య లాభాలను, ముఖ్యంగా వైద్య మౌలిక సదుపాయాలను విస్తరించడానికి మరియు అన్ని పౌరులకు ఆరోగ్య సంరక్షణకు సమాన ప్రాప్యతను నిర్ధారించడానికి ప్రయత్నించిన చొరవల కింద, తిప్పికొట్టే ప్రమాదం ఉంది. అని ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి, శ్రీమతి నిర్మలా సీతారామన్ గారికి వివరించిన వైసిపి పార్టీ ఎంపీల బృందం.బి వైసీపీ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు. శ్రీ వై.వి. సుబ్బా రెడ్డి.. వైసీపీ పార్టీ ఫ్లోర్ లీడర్, రాజ్యసభ సభ్యులు. శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్.. వైసిపి పార్టీ ఫ్లోర్ లీడర్, లోక్‌సభ సభ్యులు. శ్రీ పి.వి. మిథున్ రెడ్డి.. వైసిపి పార్టీ రాజ్యసభ సభ్యులు. శ్రీ ఆళ్ల అయోధ్య రామ రెడ్డి.. శ్రీ గొల్ల బాబూరావు.. శ్రీ మేడా మల్లికార్జున రెడ్డి. తిరుపతి పార్లమెంట్ సభ్యుడు (ఎంపీ) శ్రీ మద్దెల గురుమూర్తి.

## 87వ వార్డ్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పట్టబద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్)



**విశాఖపట్నం ప్రతినిధి: డిసెంబర్ 10 (మెట్రో ఉదయం)**
గాజువాక నియోజకవర్గం 87 వారి పరిధిలో ఫుట్పాత్ మరియు బిటి రోడ్డు అభివృద్ధి పనుల నిర్మాణం కొరకు సుమారు ఏడు కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) అధ్యక్షన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ రావు, పట్టభద్రులు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని,అందులో భాగంగా అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ వైరింగ్ సిస్టం సెరవేగంగా పూర్తిచేయిస్తున్నా మని అనంతరం శంకుస్థాపన పనులు త్వరగా పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని కూటమి ప్రభుత్వం అభివృద్దె కాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీను, కార్పొరేటర్ మొల్లు ముత్యాలు వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, బిజెపి నాయకులు బొండా ఎల్లజీ, సెక్రెటరీ బొట్టా ప్రకాష్,బెల్లంకొండా రాజన్ రాజు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, కాంద్రేగుల శ్రీనివాసనాయుడు,పావాడ వెంకటరమణమూర్తి, జనసేన నాయకులు కర్రీ నర్సింగ్, డీవీ సూరిబాబు, బొడ్డా సన్యాసి, పి. పెంటయ్య,ఆనంద్ కుమార్, కనక సత్యం,జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను,పోతల కృష్ణ,ఆదినారాయణ,భాగ్య లక్ష్మి, కళ్యాణ్ చక్రవర్తి, బలిరెడ్డి నాగేశ్వరావు, కిరణ్ కుమార్, దాలయ్య,



ఏటీఎన్ మూర్తి, వెంకటేష్, గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు, తిరుమలనగర్ అసోసియేషన్ సభ్యులు, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అగనంపూడి జోన్ కార్యాలయ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్



**విశాఖపట్నం ప్రతినిధి: డిసెంబర్ 10 (మెట్రో ఉదయం)**
జీవీఎంసీ 9వ జోన్ క్రొత్తగా ఏర్పడడంతో అగనంపూడిలో జోనల్ కార్యాలయము 85 వార్డ్ పెదమడక రాజీవ్ గాంధీ కళ్యాణమండపంలో ఏర్పాటు చేస్తున్నందున 85వ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి మరియు కూటమి నాయకులు పనులను సందర్శించడం జరిగినది. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు పరిపాలన సౌలభ్యం కొరకు 77 ,78, 79 ,85 వార్డుల్లో నివాస ప్రజలు సౌకర్యార్థం 9వ జోను ఏర్పాటు చేసి అగనంపూడి పెదమడక రాజీవ్ కళ్యాణమండపం లో జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా డి ఈ ఎన్ నారాయణరావు మాట్లాడుతూ 9వ జోన్ జెడ్ సి, ఈఈ, ఏసిపి, ఏపీ డి, ఏ ఎమ్ హెచ్ ఓ కి మరియు పరిపాలన విభాగానికి రూములు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారం రోజుల్లో కార్యాలయం ప్రారంభోత్సవం ఉంటుందని అన్నారు. ఏడిసీ ఛైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అగనంపూడి జోనల్ కార్యాలయం అందరికీ అందుబాటులో సౌకర్యంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని 85వ వార్డు కూటమి నాయకులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును కలిసి అగనంపూడి శాశ్వత జోనల్ కార్యాలయము సర్వే నెంబర్ 10 నిరుపయోగంగా ఉన్న సబ్ నిర్మాత కేంద్రంలో నిర్మించాలని నూతన జోన్లో స్థానికులకు ఉపాధి కోరారు. విశాఖ పార్లమెంటరీ టిడిపి కార్యదర్శి గంతకోరు అప్పారావు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు వద్దాది శ్రీనివాసరావు, బందారు చందు రమేష్, డొక్కా రమేష్, సింగిడి సింహాచలం, పలక అచ్యుతు బిజెపి నాయకులు కోసూరి తాతారావు జనసేన పార్టీ



నాయకులు పామల వసంతరావు, పట్టా పైడ్రత్నం వికాస్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి కేజే నాయుడు పాల్గొన్నారు.

## ఏ సీజన్‌లో అయినా సరే రోజూ తీసుకోవాల్సిన ఔషధం.. సగ్గు బియ్యం..

దీంతో కలిగే లాభాలు ఇవే..!
సాబుదానా లేదా సగ్గుబియ్యం గురించి అందరికీ తెలిసిందే. సాధారణంగా దీన్ని చాలా మంది తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తారు. దీంతో పాయసం లేదా పరమాన్నం వంటివి చేస్తారు. అయితే సగ్గు బియ్యం వాస్తవానికి ఒక ప్రాసెస్ చేయబడిన ఆహారం. అయినప్పటికీ ఇది ఆరోగ్యకరమైనదే అని చెప్పవచ్చు. దీన్ని కర్ర పెండలం చెట్టుకు చెందిన దుంపల నుంచి తయారు చేస్తారు. అందువల్ల ఇది పూర్తిగా ఆరోగ్యకరమైనదే. ఆయుర్వేదంలోనూ సగ్గుబియ్యానికి ఎంతో ప్రాధాన్యత కల్పించారు. దీంతో పలు ఔషధాలను కూడా తయారు చేస్తారు. సగ్గు బియ్యాన్ని తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. దీన్ని పాయసం లేదా జావగా తయారు చేసి తీసుకుంటారు. ఇది మనకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. పలు వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తుంది.

పొట్టలో అసౌకర్యం, శరీరంలో వేడి..
సగ్గుబియ్యంలో పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. కనుక దీంతో జావ తయారు చేసి తాగితే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. బద్దకం తగ్గుతుంది. సగ్గుబియ్యాన్ని ఉదయం తీసుకుంటే రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. సగ్గు బియ్యం మన శరీరానికి చలువ చేస్తుంది. కనుక దీన్ని ఎక్కువగా వేసవిలో తీసుకుంటారు. అయితే కొందరికి ఎల్లప్పుడూ వేడి శరీరం ఉంటుంది. లేదా కొందరికి కారం, మసాలా ఉండే ఆహారాలను తింటే పడదు. అలాంటి సందర్భాల్లో సగ్గు బియ్యాన్ని తీసుకుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఇది పొట్టలో ఉండే అసౌకర్యాన్ని, విరేచనాలను, శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. సగ్గుబియ్యాన్ని పాలు లేదా నీటిలో ఉడికించి అందులో కాస్త చక్కెర కలిపి తింటుండాలి. దీని వల్ల పొట్టలో ఉండే అసౌకర్యం, శరీరంలోని వేడి తగ్గిపోతాయి.

జీర్ణ సమస్యలకు..
సగ్గుబియ్యాన్ని తినడం వల్ల జీర్ణ సమస్యలు అన్నింటినీ తగ్గించుకోవచ్చు. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, అసిడిటీ నుంచి ఉపశహమనం లభిస్తుంది. మలబద్ధకం తగ్గుతుంది. విరేచనాల నుంచి బయట పడవచ్చు. సగ్గు బియ్యం తేలిగ్గా జీర్ణమవుతాయి. కనుక వృద్ధులు, పిల్లలు కూడా సులభంగా తినవచ్చు.

# పేట మెయిన్ రోడ్డు విస్తరణకు పీటముడి వీడేనా ?

- రూ 4.87 కోట్లతో మెయిన్ రోడ్ విస్తరణకు విఎంఆర్డిఏ సమాయత్తం
- పట్టణ మెయిన్ రోడ్డు విస్తరణను చాలెంజ్ గా తీసుకున్న నియోజకవర్గ వాసి హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత
- శ్రీపాండురంగ స్వామివారి గుడి నుంచి వై జంక్షన్ వరకు 2 కి మీ పొడవునా ఇరువైపులా ఆక్రమణలు
- రోడ్డు ఇరువైపులా దురాక్రమలను తొలగించేందుకు హెూం మంత్రి ఆదేశం
- చర్యలకు సమాయత్తమవుతున్న సంబంధిత విభాగాల అధికార యంత్రాంగం
- 11 సర్వే నెంబర్లలో 14.56 ఎకరాల విస్తీర్ణంలో 2.1 కి.మీ (2100 మీటర్లు) పొడవు 70 అడుగుల వెడల్పుతో గతంలో జాతీయ రహదారి ఏర్పాటు
- పట్టణ ప్రధాన రహదారి
- విస్తరణకు వీఎమ్ఆర్డిఏ ప్రతిపాదనలు



(జీవి రమణ -ఫ్రీలాన్స్ జర్నలిస్ట్)

**పాయకరావుపేట, డిసెంబర్ 10 :** అనకాపల్లి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేట పట్టణవాసులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పేట మెయిన్ రోడ్డు విస్తరణకు ఇప్పటికైనా పీటముడి వీడేనా? అన్న మీమాంసలో పేట (రూర్బన్ పంచాయతీ) పట్టణవాసులు సతమతమవుతున్నారు. పట్టణ నడిబొడ్డు, దానికి తోడు ఇరుకైన రహదారిలో అనునిత్యం రాకపోకలు సాగించడానికి పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. గత 2017లో పట్టణ వాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత హెూం మంత్రి వంగలపూడి అనిత పట్టణ మెయిన్ రోడ్డు ను ఎలాగైనా విస్తరించి తీరాలని శత విధాల కృషి చేశారు. అయితే అప్పట్లో ఈ రహదారి ఇరువైపులా సుమారు 80 మంది ఆక్రమిత బడ్డీ కొట్టులు, టీ దుకాణాలు తదితర చిల్లర ఫుట్ పాత్ వెండర్లు రోడ్ విస్తరణ సమయంలో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా న్యాయపరమైన చిక్కులు తలెత్తడంతో అప్పట్లో ఈ రహదారి విస్తరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి నిత్యం రాకపోకలు సాధించే పలు వాహనాల రద్దీతోపాటు విపరీతంగా పెరుగుతున్న పట్టణ జనాభాకు దీటుగా మెయిన్ రోడ్డు ఇరువైపులా దురాక్రమణలు తొలగించి రహదారి విస్తరణ పనులు చేపట్టాలన్న పట్టణ వాసుల డిమాండ్ ను నియోజకవర్గ వాసి రాష్ట్ర హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత ఛాలెంజ్ గా తీసుకుని విస్తరణ పనులకు వడి వడిగా అడుగులు వేస్తున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆమె రెండు సమావేశాల్లో పేట పట్టణ విస్తరణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. మెయిన్ రోడ్డు ఇరువైపులా ఆక్రమణలో ఉన్న బడ్డీలు సహా చిల్లర ఫుట్ పాత్ వెండర్ల దుకాణాలను ఖాళీ చేయించాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. దీనిపై ఇప్పటికే రెవెన్యూ, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి, పోలీస్, విఎంఆర్డిఏ తదితర సంబంధిత ప్రభుత్వ విభాగాలు రంగంలోకి దిగి ఫుట్ పాత్ వెండర్లను ఖాళీ చేయించే విషయమై సంబంధిత ఆక్రమించుదారులతో సమాలోచనలు చేస్తున్నారు. ఇప్పటికే స్థానిక పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ విభాగాల అధికారులు ఆక్రమణ తొలగింపు దరిమిలా మెయిన్ రోడ్డు విస్తరణకు సంబంధించి కసరత్తు ప్రారంభించారు. పట్టణంలోని శ్రీపాండురంగ స్వామివారి గుడి నుంచి వై జంక్షన్ వరకు 2 కి మీ పొడవునా ఇరువైపులా ఆక్రమణలతో ఉన్న మెయిన్ రోడ్డులో పెరిగిన ట్రాఫిక్ రద్దీతో పట్టణ వాసుల రాకపోకులకు తీవ్ర అంతరాయం వాటిల్లుతున్న విషయం తెలిసిందే. అందులోనూ మెయిన్ రోడ్డు ఇరువైపులా బడ్డీ కొట్టులతో పాటు లక్కీ షాపింగ్ మాల్ తదితర పెద్దపెద్ద వాణిజ్య దుకాణాలతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణవాసులు అనునిత్యం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న హెూం మంత్రి, నియోజకవర్గ ఆడపడుచు వంగలపూడి అనిత పట్టణ రహదారిని ఈసారి ఎలాగైనా విస్తరణ పనులు చేపట్టాలన్న కృత నిశ్చయంతో ఉన్నట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. 1983 సంవత్సరం వరకు జాతీయ రహదారిగా అన్ని రకాల వాహనాల రాకపోకలు సాగించే ప్రస్తుత పట్టణ మెయిన్ రోడ్డు ఆ తర్వాత కొత్త జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా తుని, పాయకరావుపేట పట్టణాలకు బైపాస్ రోడ్డు ఏర్పడడంతో ఆ తర్వాత 1987-88 సంవత్సరంలో ఎన్హెచ్ఏఐ సంస్థ దీన్ని రహదారులు భవనాల శాఖకు అప్పగించింది. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధీనంలో పట్నంలోని శ్రీ పాండురంగ స్వామి వారి గుడి వద్ద నుంచి వై జంక్షన్ వవరకు 11 సర్వే నెంబర్లలో 14.56 ఎకరాల విస్తీర్ణంలో 2.1 కి.మీ (2100 మీటర్లు) పొడవు,70 అడుగుల వెడల్పుతో మెయిన్ రోడ్ కు అప్పట్లో ప్రభుత్వం రైతుల నుంచి భూ సేకరణ చేపట్టిన విషయం తెలిసిందే. అప్పట్లో జాతీయ రహదారి కోసం 1983 కి పూర్వం సర్వే నెంబర్ చెప్పు 102లో 1.47 ఎకరాలు,103 లో 1.07 104 లో 0.79,105 లో 0.96,107 లో 1.54,114 లో 1.60,136 లో 1.42,135 లో 1.43,134 లో 1.21,129 లో 1.32, 128 లో 1.75 ఎకరాల విస్తీర్ణంలో భూమిని ప్రభుత్వం జాతీయ రహదారికి కేటాయించినట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. ఇందులో 90 నుంచి 120 వరకు లింకుల నిడివి సుమారు 70 అడుగుల వెడల్పు విస్తీర్ణాన్ని అప్పట్లో జాతీయ రహదారికి కేటాయించారు. దీన్ని దరిమిలా ఎన్ హెచ్ఎఐ సంస్థ రహదారులు భవనాల శాఖకు క అప్పగించగా, క్రమీణా ఈ రహదారి మూడింట ఒక వంతు పైబడి స్థలాలను స్వార్ధపరులు ఆక్రమించుకుని యదేచ్ఛగా తమ వ్యాపార కార్యకలాపాలు సాగించుకుంటున్నారు. పట్టణవాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ రద్దీ సమస్యతో పాటు ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకున్న అనిత ఈసారి ఎలాగైనా హెూం మంత్రి హెూదాలో అసెంబ్లీ ముఖద్వారం పేట పట్టణానికి ఏదో ఒకటి చేయాలన్న తలంపుతో చిరస్థాయిగా గుర్తింపు ఉండేందుకు వీలుగా పట్టణ రహదారిని విస్తరించి పట్టణ వాసులకు కానుకగా ఇవ్వాలన్న గట్టి పట్టుదలతో ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుత హెూం మంత్రి అనిత ఎమ్మెల్యేగా ఉన్న 2017 లో పట్టణ అభివృద్ధిలో భాగంగా ఈ రహదారిని విశాఖ పట్టణ అభివృద్ధి సంస్థ (వుడా)కు అప్పగించిన విషయం తెలిసిందే. అనిత ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో అప్పట్లో ఇక్కడి మెయిన్ రోడ్డు విస్తరణకు ఉడా నుంచి సుమారు 2.80 కోట్ల రూపాయల మేర నిధులు మంజూరు చేయించినప్పటికీ, అప్పటికే ఆక్రమణలో ఉన్న ఫుట్ పాత్ వెండర్లు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా న్యాయపరమైన సమస్యలు తలెత్తడంతో ఈ రహదారి విస్తరణ పనులు అప్పట్లో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఆ తర్వాత పట్టణవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వంలో ఉన్న అప్పటి ఎమ్మెల్యే గొల్ల బాబురావు అసెంబ్లీ ఎన్నికలు పట్నంలో వైసీపీకి ఓట్లు పోతాయన్న భీతితో ఉడా అధికారులతో మాట్లాడి 1.20 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. ఆ నిధులతో పట్టణ మెయిన్ రోడ్డు విస్తరణ పక్కనపెట్టి ఉన్న రోడ్డుపైనే 7 అంగుళాల దలసరి మేర మరో రోడ్డును వేయించి చేతులు దులుపుకున్నారు. కోట్ల రూపాయలు వ్యయం చేసి పట్టణ రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టినప్పటికీ ప్రజాధనం వృధా అయ్యిందే తప్ప రోడ్డుమీద రోడ్డు వేయడం వలన నిత్యం రాకపోకలు సాగించే బాటచారులకు ఒరిగిందేమీ లేదని పట్టణవాసులు పెదవి విరుస్తున్నారు. ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకున్న హెూం మంత్రి అనిత సెంటర్ లైటింగ్ తో పాటు మెయిన్ రోడ్డు ఇరువైపులా ఆక్రమణలు తొలగించి విస్తరణ పనులు చేపట్టాలన్న గట్టిపట్టులతో అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఆమె తాజాగా విశాఖ మెట్రోపాలిటన్ ప్రాంతీయ అభివృద్ధి సంస్థ (విఎమ్ఆర్డిఏ) చైర్మన్ సహా ఆ విభాగం అధికారులతో మాట్లాడి మెయిన్ రోడ్డు విస్తరణ పనులకు అవసరం మేరకు నిధులు కేటాయించాలని కోరిన మీదట పిఎంఆర్డిఏ రూ.4.87 కోట్లతో మెయిన్ రోడ్ విస్తరణకు ప్రతిపాదనలో రూపొందించినట్లు అధికార వర్గాల భోగట్టా. ఇప్పటికే పట్టణ రహదారి విస్తరణ పనులను ఛాలెంజ్ కి తీసుకున్న హెూమ్ మంత్రి అనిత చొరవతో పట్టణ మెయిన్ రోడ్డు విస్తరణ పనులకు విఎంఆర్డిఏ అధికార యంత్రాంగం సమాయత్తమవుతున్నట్లు టిడిపి వర్గాలు తెలిపాయి. సాధ్యమైనంత త్వరగా పట్టణ రహదారి విస్తరణ పనులు చేపట్టి పట్న వాసులకు గిఫ్టుగా ఇవ్వాలన్న దృఢ నిశ్చయంతో హెూం మంత్రి అనిత ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మెయిన్ రోడ్డు విస్తరణ పనులు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న పట్టణ వాసుల కల ఎప్పటికి నెరవేరునున్నదో వేచి చూడాల్సిందే !




## విటమిన్ ఇ మనకు ఎందుకు అవసరం..? రోజుకు ఎంత కావాలి..? వేటిని తినాలి..?

విటమిన్లు అనగానే చాలా మంది ఎ, బి, సి, డి విటమిన్లను గుర్తుకు తెచ్చుకుంటారు. కానీ ఇవే కాదు, ఇంకా అనేక విటమిన్లు మనకు కావల్సి ఉంటాయి. వాటిల్లో విటమిన్ ఇ కూడా ఒకటి. ఎ, డి విటమినల్లాగే విటమిన్ ఇ కూడా కొవ్వుల్లో కరుగుతుంది. కనుక విటమిన్ ఇ మన శరీరానికి లభించాలంటే శరీరంలో తగినంత కొవ్వు ఉండాలి. లేదా కొవ్వు పదార్థాలతో కలిపి దీన్ని తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల విటమిన్ ఇ ని శరీరం సులభంగా శోషించుకుంటుంది. ఇక విటమిన్ ఇ వాస్తవానికి విటమినే అయినప్పటికీ ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. కనుక మనకు ఇది రెండు విధాలుగా లాభాలను అందిస్తుంది. ఓ వైపు విటమిన్ ఇ గా పనిచేస్తూనే మరోవైపు యాంటీ ఆక్సిడెంట్ ప్రయోజనాలను అందిస్తుంది. ఇక విటమిన్ ఇ వల్ల మన శరీరం అనేక జీవక్రియలను సక్రమంగా నిర్వహిస్తుంది. అలాగే ఇది లోపిస్తే పలు లక్షణాలు, సంకేతాలను మన శరీరం తెలియజేస్తుంది.

అనేక అవసరాలకు..

విటమిన్ ఇ మనకు చాలా స్వల్ప మోతాదులో అవసరం అవుతుంది. కానీ ఇది అనేక రకాల పనులను నిర్వర్తిస్తుంది. విటమిన్ ఇ వల్ల వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపు లేదా అల్జీమర్స్ రాకుండా ఉండాలంటే విటమిన్ ఇ ఉండే ఆహారాలను రోజూ తినాలి. విటమిన్ ఇ వల్ల మూత్ర పిండాల పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త నాళాల్లో కొవ్వు గడ్డ కట్టకుండా ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్‌లు రాకుండా నివారించవచ్చు. అలాగే మెదడు పనితీరుకు, మెదడు యాక్టివ్‌గా ఉండేందుకు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగేందుకు, చర్మాన్ని సంరక్షించేందుకు, పురుషుల్లో ఉండే నపుంసకత్వ సమస్యను తగ్గించేందుకు, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచేందుకు కూడా విటమిన్ ఇ మనకు సహాయం చేస్తుంది.

విటమిన్ ఇ లోపిస్తే..

విటమిన్ ఇ లోపిస్తే మెదడు పనితీరు మందగిస్తుంది. మతిమరుపు పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి తగ్గుతాయి. యాక్టివ్‌గా ఉండలేరు. చురుకుదనం పోతుంది. ఆలోచనా శక్తి సన్నగిల్లుతుంది. చర్మం పొడిగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు, దురదలు వస్తాయి. శిరోజాలు చిట్లిపోయి అందవిహీనంగా మారుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు తగ్గిపోతుంది. నాడులు లేదా కండరాల నొప్పులు తరచూ వస్తుంటాయి. కొందరికి నీరసంగా ఉండి బలహీనంగా మారుతారు. చిన్న పని చేసినా అలసిపోతారు. కొందరికి గుండె కండరాలపై భారం పడి హార్ట్ ఎటాక్ వచ్చే చాన్స్ ఉంటుంది. కండరాలు క్షీణిస్తాయి. చిన్నారులు అయితే చదువుల్లో వెనుకబడతారు. కొందరికి కంటి చూపు మందగిస్తుంది. రాత్రి పూట రేచీకటి వచ్చే అవకాశాలు ఉంటాయి.

ఎంత అవసరం, ఏమేం తినాలి..?

విటమిన్ ఇ వయస్సును బట్టి రోజుకు అవసరం అయ్యే పరిమాణం మారుతుంది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 6 నెలల వయస్సు ఉన్నవారికి రోజుకు 3 మిల్లీగ్రాముల విటమిన్ ఇ అవసరం అవుతుంది. అలాగే 6 నుంచి 12 నెలల వయస్సు ఉంటే. 4 మిల్లీగ్రాములు, 1 నుంచి 3 ఏళ్ల లోపు వారికి 6 మిల్లీగ్రాములు, 4 నుంచి 10 ఏళ్ల వయస్సు వారికి 7 మిల్లీగ్రాములు, ఆ పైన వయస్సు ఉండే వారికి రోజుకు 10 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ అవసరం అవుతుంది. ఇక విటమిన్ ఇ లోపం ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడుకోవచ్చు. అలాగే పలు ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం

## మాజీ ఎమ్మెల్యే పైల అప్పలనాయుడు 21వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**ఘన నివాళులర్పించిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్**



**విశాఖపట్నం ప్రతినిధి: డిసెంబర్ 10 (మెట్రో ఉదయం)** పెందుర్తి నియోజకవర్గం పరవాడ గ్రామంలో వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు తండ్రి పరవాడ మాజీ ఎమ్మెల్యే కీఎం శేఎం పైల అప్పలనాయుడు(నాయుడుబాబు) 21 వ వర్ధంతి సందర్భంగా పరవాడ సంతబయలు వద్ద వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ విచ్చేసి పైలా అప్పలనాయుడు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ పరవాడ మాజీ శాసనసభ్యులు పైల అప్పలనాయుడు 21వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైనటువంటి నివాళు లర్పించే కార్యక్రమానికి వారి కుమారులు పైల శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు విచ్చేసి, కార్యక్రమం లో భాగస్వాములై వారి కుటుంబ సభ్యులు వారి శ్రేయోభిలాషులు వారి అభిమానులు తో కలిసి పాల్గొనడం జరిగిందని తెలిపారు. పరవాడ నియోజకవర్గ అభివృద్ధికి పైల అప్పలనాయుడు చేసినటువంటి కృషి ఎంతగానో కొనియాడాల్సిన అవసరం ఎంతో ఉందని ముఖ్యంగా వారి కుటుంబంతో మాకు ఉన్నటువంటి పరిచయాలు కానీ , పైల అప్పలనాయుడు ఈ ప్రాంతం మీద వారు వేసినటువంటి అభివృద్ధికి ముద్ర కానీ రానున్న తరాలకు వారు చూపించినటువంటి మార్గాన్ని వారి ఆశయాలని ముందుకు తీసుకు వెళ్లడం కోసం ఎప్పటికప్పుడు వారిని స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించి, భావితరాలకు వివరించేటువంటి కార్యక్రమం ఇటువంటి సందర్భాలలో చేయడం ద్వారా ఈ ప్రాంతానికి చేసినటువంటి కృషి , ముఖ్యంగా వారి ఈ ప్రాంతానికి చేసినటువంటి గుర్తింపు ఇవన్నీ కూడా తప్పకుండా రానున్నటువంటి కాలంలో భావితరాలకు దిక్సూచిగా, ముఖ్యంగా సోదరులు పైల శ్రీనివాస రావు రాజకీయంగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఇటీవేల కాలం లో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వై.సి.పి కార్యదర్శి గా, మాడుగుల , పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు గా ప్రముఖ పాత్ర పోషిస్తూ, ముఖ్యంగా అనకాపల్లి జిల్లాలో కానీ, పెందుర్తి నియోజకవర్గం లో కానీ తండ్రికి తగ్గ తనయుడు అన్నట్టుగా ముద్ర వేసుకొని మా అందరి నాయకత్వంలో వారు చేస్తున్నటువంటి కార్యక్రమాలు ఎప్పటినుండో గడిచిన 13,14 సంవత్సరాలుగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి వారు చేసినటువంటి కృషి , ఎప్పటికీ కూడా పార్టీ గుర్తు పెట్టుకుంటుందని, తప్పకుండా రానున్న కాలంలో మరింత గౌరవాన్ని వారి కుటుంబానికి ఇచ్చేటువంటి బాధ్యత కూడా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని వారు తెలిపారు. అనంతరం



వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, మండల పరిషత్ పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో బ్రెడ్, పండ్లు పైల అప్పలనాయుడు గారి మనవడు పైల సాయి అప్పలనాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి గండి రవి కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైల పూడి భగవాన్ జైరామ్, పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ, పరవాడ జడ్పిటిసి పిఎస్ రాజు, పైల అప్పారావు (మాజీ సర్పంచ్), మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామనాయుడు, పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, మండల ఉప అధ్యక్షులు పైల సత్యనారాయణ(బొబ్బిలి), వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, ఎంపీటీసీ వరలక్ష్మి ఎరుకు నాయుడు, మాజీ పి.ఏ. సి.ఎస్ చైర్మన్ బురద రాజు, బొంది అచ్చిబాబు, బొద్దపు చిన్నారావు, కుంద్రాపు తాతజి, మడక సూరిబాబు, కన్నూరు ఎంపీటీసీ గొల్లవిల్లి శ్రీను, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వెన్నెల సింహాద్రి, కోరుకొండ రమణ, బండి ముత్యాలు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, మాజీ ఎంపీటీసీ లు సుందరపు అప్పారావు, డెక్క శ్రీనివాసరావు, పైల పోతు నాయుడు, పైల హరీష్, మండల ప్రధాన కార్యదర్శి పైలరాధ కృష్ణ, ఆర్జిల్లి మసేను, పైల అప్పల నాయుడు, బండారు శ్రీనివాసరావు, చీపురుపల్లి శ్రీనివాసరావు, గండి మహేష్, గండి వాసు, పైల పైడం నాయుడు, కన్నూరు దిలీప్, పైల అప్పారావు, చీపురుపల్లి అప్పారావు, సురాడ తాతరావు, కుంద్రపు కృష్ణం నాయుడు, పైల అప్పల నాయుడు, వెన్నెల సింహాద్రి, పాసిల దివ్య, ఉమ మహేశ్వరి, వై.సి.పి ముఖ్య నాయకులు , పైలా కుటుంబ సభ్యులు,పైలా అప్పలనాయుడు గారి అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ కన్నా ప్రియాంక బెటర్ !

హైదరాబాద్,డిసెంబర్ 10 (మెట్రో ఉదయం)





లోక్‌సభలో రెండు రోజుల పాటు రెండు అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. నెహ్రూ ద్రోహం గురించి మోడీ మాట్లాడిన సందర్భంలో ఆమె గట్టిగానే ఎదుర్కొన్నారు. ఇవాళ జరుగుతున్న అభివృద్ధికి అంతా నెహ్రూ వేసిన పునాది అని గట్టిగా చెప్పగలిగారు. అలాగే వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ కలుగుతున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగల రని భావించవచ్చు. ఎందుకంటే రాహుల్ కేవలం ఓట్ చోరీ అని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. బీహార్‌లో ఇదే నినాదంతో పోయి బొక్కబోర్లా పడ్డారు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించడ లేదు. ఓట్ల తొలగింపు ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించ కేసు వేయించివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. సుప్రీం కూడా ఇదే కోరింది. కానీ రాహుల్ అది చేయలేదు. తాజాగా పార్లమెంటులోమంగళవారం సర్ ప్రక్రియపై రాహుల్ మాటలు పేలవంగా ఉన్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం లేదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధంగానూ లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఓటుచోరీ అనేది అతిపెద్ద దేశద్రోహమని, ఎన్నికల సంఘంతో కలిసి భాజపా దానికి పాల్పడుతోందని రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చలో ఆయన తన పాత మాటలనే రికార్డుగా వినిపించారు. దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. ఎన్నికలకు నెల ముందు మెషీన్ రీడబుల్ నమూనాలో అన్ని పార్టీలకూ ఓటర్ల జాబితాలు ఇవ్వండని అడగడంలో తప్పు లేదు. కానీ నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. దీనికి ఓట్ చోరీ కారణమని అనుకోవాలా అన్నది రాహుల్ చెప్పాలి. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. నిజానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తే విపక్షం పట్ల ప్రజల విముఖత ప్రతిబింబించింది. లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించి

నా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పుడు బెంగాల్ సహా అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొదలయ్యింది. బెంగాల్లో మమతా బెనర్జీ కూడా మొత్తం పక్రియనే వ్యతిరేకిస్తోంది. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.

# అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి

- గూగుల్‌ది.. నేడు ప్రపంచస్థాయిలో అగ్రస్థానం
- సమిష్టి కృషికి ఇదో పెద్ద నిదర్శనం
- స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు వేల కోట్లు
- గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్




హైదరాబాద్,డిసెంబర్10(మెట్రో ఉదయం)

హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మీరు యువకులు, శక్తివంతులు.. సాధారణంగా మీరు మీ కలలను సాకారం చేసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. బుధవారం టీ హబ్‌లో గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.వేల కోట్లు కేటాయిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాల క్రితం స్టార్టప్‌గా ప్రస్థానం ప్రారంభించిన గూగుల్.. నేడు ప్రపంచస్థాయిలో నిలిచిందని చెప్పారు. ఆ సంస్థను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. టీహబ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. హైదరాబాద్‌ను స్టార్టప్‌లకు కేంద్రంగా చేయనున్నట్లు రేవంత్ తెలిపారు. స్టార్టప్‌లు యూనికార్న్ స్థాయికి ఎదిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని కృషి చేయాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించారు. ఉన్నత ఆశయాలతో 1998లో ఇద్దరు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ మిత్రులు ఇద్దరు కలిసి కాలిఫోర్నియాలో ఒక గ్యారేజీలో ఓ స్టార్టప్‌ను ప్రారంభించారని తెలిపారు. అదే నేటి ప్రఖ్యాత గూగుల్ కంపెనీగా అవతరించిందని గుర్తుచేశారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిని ఆకాంక్షించి ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచయం చేయాలని గత రెండు రోజులు, మనం తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించామని వివరించారు. జాతీయ అంతర్జాతీయ కార్పొరేట్ల సమక్షంలో తెలంగాణ భవిష్యత్ కోసం మన విజన్‌ను ఆవిష్కరించామని పేర్కొన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత 20 ఏళ్ల క్రితం ప్రారంభించిన అనేక స్టార్టప్స్ నేడు బిలియన్ల డాలర్ల కంపెనీలుగా ఎదిగాయని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.' గూగుల్, ఆపిల్, అమెజాన్, టెస్లా, ఫేస్‌బుక్ ఇలాంటి గొప్ప ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. గత 25 సంవత్సరాల్లో సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్‌లో చాలా స్టార్టప్స్ పెద్ద కంపెనీలుగా ఎదిగాయి. తెలంగాణ రైజింగ్ విజన్ స్టార్టప్స్ కోసం మీ ప్రణాళికలు ఏంటని అడిగితే... స్టార్టప్స్‌ని ఫుట్‌బాల్ ఆటతో పోలుస్తాం. నేను ఆ ఆట ఆడతాను. ఫుట్‌బాల్‌లో సమష్టి కృషి అవసరం. పట్టుదలతో సాధన చేయాలి. ఇది టీమ్ వర్క్. కానీ చివరకు గెలుపు చాలా ముఖ్యం. స్టార్టప్స్ కూడా అదే విధంగా ఉండాలి. ఈ రోజు నుంచి హైదరాబాద్ ప్రోడక్ట్ బేస్డ్ స్టార్టప్స్, ఇన్నోవేటీవ్ స్టార్టప్స్, ఐపీ ఇంటెన్సీవ్ స్టార్టప్స్ వీటి పైనే దృష్టి పెట్టాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.'హైదరాబాద్ కేవలం స్టార్టప్స్ హబ్‌గా ఎదగడమే కాదు. ఆ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్లు కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం. కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలుగా ఎదగాలి. 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. అందుకోసం రాష్ట్రంలో ఒక మంచి ఎకోసిస్టమ్‌ను సృష్టించాలనుకుంటున్నాం. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ మీకు అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. స్టార్టప్‌ల కోసం మా ప్రభుత్వం రూ. 1000 కోట్లతో స్టార్టప్స్ ఫండ్ ఏర్పాటు చేస్తుంది. ఆ ఫండ్స్‌ను వినియోగించుకోండి. తద్వారా స్టార్ట్‌ప్‌లు గూగుల్ స్థాయిలో లేదా 1 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగాలని కోరుకుంటున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికే ఎన్నో జీసీసీలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయని.. స్టార్టప్‌లు సైతం ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని ముందుకువెళ్లాలని సూచించారు.

## గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ దోపిడీ ప్లాన్

- రైజింగ్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్న హరీష్

హైదరాబాద్,డిసెంబర్10 కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. ఇది గ్లోబల్ సమ్మిట్ కాదని.. భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్ అంటూ వ్యాఖ్యలు చేశారు. అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. పెట్టుబడుల కట్టు కథలు చెప్పి, కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్‌ను అట్టర్ ఫ్లాప్ చేశారంటూ ఫైర్ అయ్యారు. గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాంకు తెరతీశారంటూ మాజీ మంత్రి సంచలన ట్వీట్ చేశారు. 'విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు, విజన్ డాక్యుమెంట్ కాదు.. 'విజన్ లెస్' డాక్యుమెంట్. క్యూర్, ప్యూర్, రేర్ అంటూ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్. గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూల వెనుక చీకటి ఒప్పందాలు, అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు ఏవీ లేవు. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి గ్లోబల్ సమ్మిట్ వేదికగా టోనీ ÷–లబెయిర్, సుబ్బారావు ఇచ్చిన కితాబు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు.

# 'మీ డబ్బు.. మీ హక్కు'

### అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి

### ప్రధాని మోడీ మరోమారు పిలుపు



న్యూఢిల్లీ,డిసెంబర్10 (మెట్రో ఉదయం)

అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్' కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్‌ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్÷–లకెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

## వెండి బంగారమవుతోంది

- బంగారంతో పోటీ పడుతున్న ధరలు
- సామాన్యులకు చుక్కులు చూపుతున్న రేట్లు



న్యూఢిల్లీ,డిసెంబర్10(మెట్రో ఉదయం)

నిన్నమొన్నటి వరకు పసిడి గురించి బెంగెట్టుకున్న వారంతా ఇపపుడు వెండిపైనా బెంగపడుతున్నారు. బంగారం లాగే వెండి కూడా బంగారమయ్యింది. వెండి ధరల గురించి చర్చించుకుంటున్నారు. బంగారంతో పాటు ఇన్నాళ్లు పెరిగిన వెండి.. ఇప్పుడు పసిడిని దాటేసి పరుగులు పెడుతోంది. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఔన్సు 60 డాలర్లు దాటేసింది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వెండి ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం రూ.1.92 లక్షలు పలుకుతోంది. సరిగ్గా ఏడాదిక్రితం తొలిసారి రూ.లక్ష మార్కును దాటిన వెండి.. ఇప్పుడు రూ.2 లక్షల మార్కు దిశగా దూసుకెళుతోంది. అంతర్జాతీయ విపణిలో గత కొన్ని రోజులుగా 50 డాలర్లు పైన ట్రేడయిన వెండి ఒక్కసారిగా దాదాపు 5 శాతం మేర పెరిగింది. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు, సరఫరాలో అంతరాలు దీనికి కారణమని అనలిస్టులు పేర్కొంటు న్నారు. ఫెడ్ వడ్డీ రేట్లను పావు శాతం మేర తగ్గిస్తుందన్న అంచనాలు ఈసారి బలంగా ఉన్నాయి. రేట్ల కోత చేపట్టినప్పుడు సాధారణంగా బంగారం, వెండి వంటి లోహాలకు డిమాండ్ పెరుగుతుంది. వడ్డీ రేట్ల కోత ప్రకటించాక వీటి రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం ఇంట్లో వస్తువులు, ఆభరణాలకు మాత్రమే వెండిని వినియోగించేవారు. కానీ, పారిశ్రామికంగానూ వెండి అవసరం పెరుగుతుండడంతో దీనికి డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, ఈవీ కాంపోనెంట్స్‌లో దీని వినియోగం పెరిగింది. అవసరాలకు అనుగుణంగా వెండి ఉత్పత్తి పెరగకపోవడంతో ఈ లోహానికి డిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలోనే గతంలో బంగారం ధర 59 శాతం మేర పెరగ్గా.. వెండి ధర ఏకంగా 107 శాతం మేర పైకెగిసింది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి కిలో వెండి రూ.1.92 లక్షల వద్ద ఉంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. ఆర్నమెంట్‌కు వినియోగించే 22 క్యారెట్ల పసిడి ధర రూ.1.20 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,207 డాలర్ల వద్ద ట్రేడవుతోండగా.. వెండి ఔన్సు 61.49 డాలర్లు వద్ద కొనసాగుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో వెండి, బంగారానికి డిమాండ్ కొనసాగుతోంది. వెండి రికార్డు గరిష్టాలకు చేరుకుంది. బుధవారం వెండి కిలోకు ఏకంగా 9000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ఏకంగా రూ. 2, 07, 000కు చేరుకుంది. అనుకున్నట్టుగానే రెండు లక్షలు దాటేసింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 19, 450కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 30, 460కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 19, 600కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 19, 450కి చేరింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

## అభివృద్ధే ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నా

• కట్టెల శైలజ మహేష్.



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 10, (మెట్రో ఉదయం):–
సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామ పంచాయతీ పరిధిలో 11 వ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బలపరిచిన కట్టెల శైలజ మహేష్ పోటీలో నిలవడం జరిగింది. వారు మాట్లాడుతూ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు, గ్రామ అభివృద్ధికై శక్తిమేరకు కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆయన నిధుల నుండి మాయొక్క గ్రామాన్ని, వార్డును అభివృద్ధి పరిచే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. వార్డు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, నన్ను బలపరిచిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ అవకాశాన్ని కల్పించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సానుభూతి పరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను అని అన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి జరగలే



ఆత్మకూరు,మెట్రోఉదయం, హన్మకొండ జిల్లా
బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాలు అభివృద్ధి జరిగిందని హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి అన్నారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పర్వతగిరి మహేశ్వరి రాజును గెలిపించాలని వెంకట్రాం రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
సందర్భంగా ఇనుగాల మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



• గురువారం ఏడు మండలాల్లో జరగనున్న ఎన్నికలు

జగిత్యాల జిల్లా, డిసెంబర్ 10, ఉదయం జిల్లా ప్రతినిధి:
జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి, కథలాపూర్, మల్లాపూర్ మరియు ఇబ్రహీంపట్నం మండలాల్లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించారు.
పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, సిబ్బంది బాధ్యతల పంపిణీ, లాజిస్టిక్స్ ఎన్నికల మెటీరియల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటింగ్ సజావుగా సాగేలా చూడాలని సిబ్బందికి సూచించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి.రాజగౌడ్, జెడ్పీ సీఈవో గౌతంరెడ్డి, కోరుట్ల,మెట్పల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మరికొండ గణేష్ ఎంపిక.. అభినందించిన శ్రీ వైష్ణవి కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం





మేడిపల్లి డిసెంబర్ 10(మెట్రో ఉదయం)
జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థి మరికొండ గణేష్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 13 నుండి 17 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగే 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీలలో అండర్ 17 1500 మీ. అథ్లెటిక్స్ లో పాల్గొననున్నారు.
మంగళవారం శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం గణేష్ ను అభినందించి మేమేంటో అందజేసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ పర్యవేక్షణలో గణేష్ శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ అధ్యక్షులు బండారి శ్రీనివాసరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

# రేపు జరగనున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు

• ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేదు
• అధికారులు, సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్

మెట్రో ఉదయం నిర్మల్ జిల్లా ప్రతినిధి
రేపు జిల్లాలో జరుగనున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టామని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మామడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన బందోబస్తు స్కీమ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ....
పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక దిశానిర్దేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణ్ణంగా





పర్యవేక్షించేలా బలగాల నియోజకవర్గాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కేంద్రాల వద్ద క్రిటికల్, సాధారణ, అత్యంత సున్నిత ప్రాంతాలుగా గుర్తించి, అదనపు బలగాలను మోహరించినట్లు వివరించారు.
ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టంచేశారు. ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
జిల్లాలోని అన్ని పోలీసు అధికారులకు, బందోబస్తు సిబ్బందికి తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే దిశగా కట్టుదిట్టంగా పని చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.
ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా జి జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలి

• జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

మెట్రో ఉదయం నిర్మల్ జిల్లా ప్రతినిధి
మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ఖానాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని, జిల్లా ఎస్పీ జానకి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు అందరూ ప్రశాంతంగా ఉండి, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఓపికగా ఉండాలని అన్నారు. అన్ని ఫారములను తప్పులు లేకుండా పూరిస్తూ, ఓటింగ్ సరళి వివరాలను పంపాలని చెప్పారు. ఓట్ల లెక్కింపు,ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియలు పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. కౌంటర్ల వారీగా తిరుగుతూ, అన్ని పోలింగ్ ప్రతులు, ఫారములు, ఇతర ఎన్నికల సామాగ్రి ఆయా రూట్ల, పోలింగ్ కేంద్రాల వారిగా అందయో లేదో ఎన్నికల విధులు నిర్వహించబోయే అధికారులను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సమయానికి భోజనం అందించాలని అన్నారు.
జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలను తీసుకున్నామని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.
ఈ పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి



(సిపిఓ) జీవరత్నం, డీఈవో భోజన్న, తహసిల్దార్ సుజాత, ఎంపీడీఓ రమాకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల విధులను అధికారులు ఉత్సాహంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే అధికారులు ఎటువంటి ఒత్తిడి లేకుండా, ఉత్సాహంగా తమ విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.
బుధవారం పెంబి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, కౌంటర్లవారీగా సిబ్బందిని, వారికి కేటాయించిన సామాగ్రి తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి దశ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినమని వివరించారు. త్వరగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రేపు ఉదయం సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. ఎన్నికల అనంతరం, వారికి అందించిన సామాగ్రి అంతటిని తిరిగి అధికారులకు అప్పజెప్పాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఏఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, ఆర్డిఓ రత్న కళ్యాణి, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, డిఈఓ భోజన్న, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల తొలి దశ పోలింగ్ సందర్భంగా నిర్మల్ జిల్లా జనరల్ ఆబ్జర్వర్ ఐయేష మస్రత్ ఖానం, పెంబి మండలంలోని యాపాలగూడ గ్రామపంచాయతీని సందర్శించారు. పోలింగ్ సిబ్బంది నదిని దాటి పోలీస్టేషన్లకు చేరుకునే ప్రాంతాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు.
యాపాలగూడలో పోలింగ్ బూత్‌కి చేరుకునే మార్గంలో వాగు ఉండడం వల్ల, స్థానికంగా తయారు చేసిన థర్మాకోల్ పడవను ఉపయోగించి సిబ్బందిని సురక్షితంగా తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏర్పాట్లను ఆబ్జర్వర్ సమగ్రంగా పరిశీలించి, సిబ్బంది ప్రయాణం ఎటువంటి ప్రమాదం లేకుండా జరుగాలన్న దిశగా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రేపే మొదటి విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, సిబ్బందికి రవాణా, భద్రత, కమ్యూనికేషన్ వంటి అన్ని ఏర్పాట్లు ఖచ్చితంగా సిద్ధంగా ఉండాలని ఆమె స్థానిక ఎన్నికల నిర్వాహకులకు ఆదేశించారు. నదిని దాటే ప్రాంతంలో తగినంత సిబ్బంది, లైఫ్ జాకెట్లు, సపోర్ట్ రోప్స్ వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది ఎటువంటి ఇబ్బంది లేకుండా బూత్‌లకు చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆబ్జర్వర్ స్పష్టం చేశారు.

# సాహితీ కవనం

# మహిళోదయం

## మమతల జడి

తూరుపమ్మ
ఇంకా నిదుర లేచినట్లు లేదు
పిల్లగాలులు
మా ఇంటి తలుపులు
తడుతూ పదే పదే
పిలుస్తున్నాయి
తెరిచి చూడగానే
ఆకాశమంతా అలజడి
ఏ మెరుపుల హారం కోసం
మేఘాలు ఉరుముతున్నాయో మరి..!
పుడమితల్లిని న్యాయం చెప్పమని
చినుకుల పిల్లల్ని
పంపుతున్నట్లున్నాయి
చిటపటా సవ్వడి చేస్తూ
భూమాత ఒడిలో
వాలుతున్నాయి...!
మేలుకున్న బాలభానుడు
చీకటి దుప్పటిని
తొలగించి తొంగి తొంగి చూస్తున్నాడు
జడివానలో తడిసిన పూబాలలు
చలికి వణుకుతూ
గోరువెచ్చని కిరణాల సెగతో
కురులారబెట్టుకోవాలని
ఆశగా ఎదురు చూస్తున్నాయి
టపటపా రెక్కలల్లార్చాలని
అనుకున్న గువ్వ
ఏమనుకుందో గాని
మరింత ముడుచుకుని
గోరింక గుండెల్లో ఒదిగింది
సిరిమువ్వల గలగలలా
జల్లులు హృదయాలను
మీటుతుంటే
పారవశ్యపు జలధిలో
జగతి ఓలలాడుతున్నది...!!!

**కాసర లక్ష్మీ సరోజా రెడ్డి**
**జంగారెడ్డిగూడెం**



## పార్క్

ఆశీష్ అనీష్ ప్రతిరోజు సాయంత్రం వాకింగ్ కి వస్తారు పార్కులోకి. నడుస్తూ పార్కులో లో ఆడు కుంటున్న నడుస్తూ పార్కులోపిల్లల్ని చూసి ముచ్చట పడి వాళ్ళ బాల్యం లోకి వెళ్లి పోయారు....
"అనీష్ బాల్యం బ్రతుకులో బంగారు జ్ఞాపకం కదా "అన్నాడు.
" అవును ఆశిష్.. బాల్యం ఎంత మధురమైనది " అన్నాడు అనీష్... నడుస్తూనే వాళ్ళిద్దరూమాట్లాడుకుంటున్నారు... వాళ్ల ముందుగా హుషారుగా నవ్వుకుంటూ వెళుతున్న యువతి యువకుల్ని చూసి

యువతి యువకుల్ని చూస్తూ ముచ్చట పడ్డారు...
బాహ్య ప్రపంచం మరచి వాళ్ళు ఊహల్లో తేలిపోతూ కనిపించారు... అపుడు అనీష్ అన్నాడు " హృదయాన వసంత విహారం "
అంటుంటేఆశీస్ అన్నాడు మనం కూడా యవ్వనంలోనే ఉన్నాం... కాని వారిది ... మొదటి దశ.. మనది చివరి దశ... అన్నాడు..
అలా పార్కులో తిరుగుతుంటే
నడి వయసు భార్యాభర్తలు భాద్యతల గురించి మాట్లాడుకుంటున్నారు.. కొడుకుకు ఉద్యోగం రాలేదని కూతురుకి పెళ్లి కాలేదు అని నిరాశతో ఉన్నారు " నడి వయసు నవ విధ " బాధ్యతలు మనసుల్ని శాంతిగా ఉండనీయవు అనుకున్నారు ఇద్దరు..

" అదే పార్కులో బెంచ్ మీద కూర్చున్న వృద్ధులను పలకరించారు...
" ఎలా ఉన్నారు అంటూ"
" ఏం చెప్పాలి బాబు వృద్ధాప్యం సకల బాధల సమాహారం" నేడో రేపో రాలిపోయే పండుటాకులం "
దీర్ఘంగా నిట్టూర్పు విడుస్తూ చెప్పారు.... మనిషి జీవితంలో నాలుగు దశలు విభిన్నమైనవి.. వాటిని విజయవంతంగా గడిపిన వారి జన్మ ధన్యం " అంటూ పార్కులో ముందుకు నడుచుకుంటూ వెళ్లారు ఆశిష్
అనీష్ లు... రకరకాల వయసుల పిల్లలు యువకులు పెద్దలు వృద్ధులు వయోభేదం లేకుండా ఆ పార్కులో సేద తీరుతున్నారు...

**శ్రీమతి సత్యవీణ మొండ్రేటి**
**హైదరాబాద్**



## దయాగుణం

జీవితం విధాత పంచిన వరం...
ఆపదలో చేయాలి నిరంతరం పోరాటం...
ఎటు చూసినా వరదలు పొంగుతున్నా...
పరుల కోసం పాటుపడటం మానవత్వం..

మనిషికైనా... మరో జీవికైనా...
ప్రకృతి నేర్పిన పాఠం అది...
ఓడిపోయిన వారు రాజైనా...
తన చేతిని అందించటం దయాగుణం...

అంతర్లీనంగా ప్రవహించే మానవత్వం...
గజరాజు హృదయం ఎంత మెత్తనో...
మృగరాజు అయినా తలవంచ వలసిందే...
స్నేహితుడిగా మారవలసిన క్షణం...

గజరాజు సేవ అందరికీ ఒక పాఠం...
ఆపదలో ఉన్నప్పుడు శత్రువైనా...
అందించాలి తన స్నేహ హస్తం...
గజేంద్రుడే ప్రసాదిస్తున్న మోక్షం...

**షామీర్ జానకీదేవి**
**హైదరాబాద్**



## "ఓటర్.. ఆలోచించు!"

ఓటర్ ఆలోచించు!
నీ బొటనవేలు ఇచ్చే సందేశంతో దేశం మారుతుంది,
నీ ఓటుతో ప్రజాస్వామ్యం నిలుస్తుంది.

ఓటర్ నిద్ర లేవు!
పార్టీ జెండా రంగు కాదు –
నీ ఇంటి ఎద లోతు, గ్రామాల వెలుగు,
ప్రసంగాల కంటే ,ప్యాకేజీల కంటే,
నీ పిల్లల భవిష్యత్తు గొప్పది.

ఓటర్... జాగ్రత్త!
వాగ్దానాల మబ్బు పొరల మధ్య
నిజం కనిపెట్టగలగాలి.
నీ కుటుంబం భవిష్యత్తు ఓటు,
రాష్ట్రం ఎదగాలన్న నీ శపథం అది.

ఓటర్... జ్ఞానంతో ఓటు వేయ్!
నీ ఓటు ఒక చుక్క నీరైతే
ఆ చుక్కలతోనే ప్రభుత్వం సముద్రమవుతుంది.
నీవు చెడుని ఎంచుకుంటే చీకటి వస్తుంది,
నీవు మంచిని ఎంచుకుంటే సూరీడు వెలుగౌ తుంది.

ఓటర్ మార్పు నీ చేతిలోనే!
దేశాన్ని ప్రేమించే నాయకుడిని ఎంచుకో,
నిజాయితీ గళాన్ని గుర్తించు.
కాలం తీర్పు మనం మార్చ లేము,
నీ ఓటు మాత్రం చరిత్రను మార్చగలదు.

ఓటర్ లెక్కలో పెట్టుకో!
నీ ఒక్క ఓటు తక్కువైనా ప్రజాస్వామ్యం తడబడుతుంది,
నీ ఒక్క ఓటు ఎక్కువయితే దేశం దృఢపడుతుంది.
అదే నీ శక్తి అదే నీ బాధ్యత.

ఓటర్... ఆలోచించు –
ఓటు వేయి – దేశం – భవిష్యత్తు తీర్చిదిద్దు!



**రచనః వనజ బలుసాని**
**హైద్రాబాద్, దిల్ సుక్ నగర్**

## ఆఖరి ముద్ద

నేను ఆఫీసు నుండి ఇంటికి వెళ్ళేసరికే డిన్నర్ కి బిర్యానీ ఆర్డర్ పెట్టే పనిలో ఉన్నారు మా వాళ్ళు.
ఒక రెండు మూడు ప్రముఖ రెస్టారెంట్స్ పేరు వినపడుతున్నాయి నాకు. అన్ని మాట్లాడుకొని చివరికి ఎప్పుడూ తీసుకొచ్చే రెస్టారెంట్ నుండే ఆర్డర్ పెడతారు అని తెలుసు నాకు,అందుకే నేను జోక్యం చేసుకోకుండా, తెచ్చిన టిఫిన్ డబ్బులను సింక్ లో వేసి,వేసుకున్న జెర్కిన్ తీస్తూ బెడ్ రూమ్ లోకి వెళ్ళను. ఈలోగా "పెద్దమ్మా" అంటూ మా చెల్లి కూతురు రియా నన్ను హత్తుకుంది. తనకి కోపం, ప్రేమ ఏది వచ్చినా వెంటనే చూపించేస్తుంది.తనని ఎత్తుకొని "డిన్నర్ లోకి ఏం తింటావ్,తిన్నాక కేక్ లేదా ఐస్ క్రీమ్...ఏది తింటావ్" అని అడిగాను. ఈలోగా మా చెల్లి వచ్చింది. "ఐస్ క్రీమ్ అయితే నాకు కూడా కావాలి అక్క" అని తనకి కావలసిన ఫ్లేవర్ చెప్పింది.
ఏవో పిచ్చాపాటి కబుర్లు చెప్పుకునే లోపే ఆర్డర్ పెట్టిన బిర్యానీ వచ్చింది.
దాన్ని ఒక గిన్నె లోకి వేసి వడ్డించే లోపే రియా పది సార్లు "పెద్దమ్మ ఆకలి,పెద్దమ్మ ఆకలి"అంటూ నా చుట్టే తిరిగింది.
కొంచం అన్నం,కొన్ని ముక్కలతో నాలుగు ప్లేట్స్ లో సర్దాను.
"అరే,హరిత.. ఇటు చూడు,బిర్యాని సరిపోయేలా లేదు,ముందు పిల్లలు తిన్నాక,మిగలక పోతే మనం మళ్ళీ ఆర్డర్ పెట్టుకుందాం,అసలే వాళ్ళు "బిర్యానీ" ఆకలితో ఉన్నారు" అన్నాను.
"అక్కా,నువ్వు మరి చేయకు,వాళ్ళకి ప్లేట్స్ లో నిండుగానే పెట్టేశావ్,మారు అన్నం ఏమి అడగరులే" అంటూ నాకు నచ్చా చెప్పింది.
ఒక పావు గంటకి తను చెప్పినట్లుగానే జరిగింది. ఒక్కరు కూడా అడగలేదు.
టేబుల్ తుడిచి మేము తినటానికి ప్లేట్స్ పెట్టుకున్నాం.
ఈలోగా మా తమ్ముడు నాని గాడు కూడా రానే వచ్చాడు.
"రేయ్ నా పక్కన చైర్ వేసుకొని కూర్చో,మళ్ళీ ఇంకో ప్లేట్ ఎందుకు,నేనే తినిపిస్తా నీకు" అన్నాను.
వాడికి ఇదేం కొత్త కాదు,చెప్పినట్లుగానే వచ్చి నా పక్కన కూర్చున్నాడు.
చెల్లికి నాకు వడ్డించుకున్నాక ..ఒక ముద్ద నేను తిని,ఒకటి నాని కి పెడుతున్నాను.
నేను రెండు ముద్దలు నమిలేలోపు వాడు ఒక ముద్ద నమలటమే కష్టంగా ఉంది.
"కొంచెం మెల్లిగా,చిన్న ముద్దలు పెట్టు అక్కా,చూడు వాడి బుగ్గకి అన్నం ఎలా పెట్టుకున్నాడో, నమల లేకపోతున్నాడు" అని మా చెల్లి ఒకటే నవ్వుతుంది.
"ఏళ్ళు వచ్చాయి,తినటం రాదు వెధవ" అంటూ తిడుతూనే మళ్ళీ ఇంకో ముద్ద పెట్టాను.
వాడు అవస్థ పడుతూ తింటున్నాడు. నాకు కూడా నవ్వొచ్చింది.
గిన్నె చివరిలో ఒక నాలుగు ముద్దల ముక్కలు లేని బిర్యానీ అన్నం ఉండిపోయింది. ఎవరైనా తింటారా అని టేబుల్ దగ్గరినుండే కేక వేసాను.
"ఒద్దు " అని పిల్లల నుండి ముక్తా కంఠం లో సమాధానం వినిపించింది.
పరేయటానికి మనసొప్పక,దాన్ని ప్లేట్ లోకి వేసుకొని గడ్డ పెరుగు వేసి చక్కగా కలిపాను.
ప్లేట్ తీసుకొని హాల్ లోకి రాగానే,అందరూ పరుగులు తీశారు. వాళ్ళకి అక్కడ ఏం జరగబోతుంది అనుభవమే మరి.
ఒక్కరిని వదలకుండా పట్టుకొని "ఈ ఒక్క ఆఖరి ముద్ద తిను" అంటూ ప్లేట్ ఖాళీ చేయటం నా స్టైల్.
"ఒద్దు ఒద్దు" అన్నవారే తల ఒక ముద్ద తినేశారు.
ప్లేట్ ఖాళీ అవటం చూసి నా మనసు నిండి పోయింది.

అయినా "మనిషికి బలం చివరి ముద్దే" అని మా నానమ్మ చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి.ప్లేట్ సింక్ లో పెడుతూ నాలో నేనే నవ్వుకున్నాను.



**కొత్త విరిత**
**సైకాలజీ,బాడీ లాంగ్వేజ్,హ్యూమన్ బిహేవియర్**
**ఐ ఐ టి ఖరగ్‌పూర్, గౌహతి, ఖరగ్పూర్**
**హైదరాబాద్**

## " పడితే లేవాల్సింది నువ్వే..."

కష్టమొచ్చిందని కంగారుపడకు...
నష్టమొచ్చిందని నిరాశ పడకు...
నీకు జీవితాన్నిచ్చిన ఆదేవుడికి తెలుసు..
ఎప్పుడు ఏం ఇవ్వాలో నమ్మకంగా ఉండు,
ఏదో ఒకరోజు నువ్వనుకున్నది సాధిస్తావు,
ఆశతో ఉన్నవాడికి అధికారం ఇస్తే దోచుకుంటాడు
ఆశయంతో ఉన్నవాడికి అధికారం ఇస్తే
అభివృద్ధి చూపిస్తాడు,
మనీ ఉన్నవాడికంటే....
మర్యాద తెలిసినవాడు గొప్పవాడు,
ప్రతి మనిషితో అవసరం పడుతుంది
మిడిసి పడొద్దు,
కాలం చాలా బలమైనది,
ఓడలు బండ్లు అవుతాయి,
బండ్లు ఓడలు అవుతాయి,
అలవాట్లు మార్చుకోకుండా...
అయోధ్య వెళ్లినా...
అరుణాచలం వెళ్లినా...
బతుకులు ఏం మారవు,
జీవితం నీది,కష్టం నీది,గెలుపు, ఓటమి నీది...
పడితే లేవాల్సింది నువ్వే..
బాధను భరించాల్సింది నువ్వే
ధైర్యం చెప్పుకోవాల్సింది నీకు నువ్వే
ఇతరులు కేవలం చూసేవాళ్ళు
మాత్రమే
వీలైతే ఎగతాళి చేస్తారు..
అందుకే ఎవరిని పట్టించికోకుండా
ముందుకు సాగు "



**రచన :రాయవరపు సరస్వతి**
**చోడవరం,అనకాపల్లి జిల్లా**

## దిగుమతులు తడిసి మోపెడు..

పెరుగుతున్న వాణిజ్య లోటు.. పొంచి ఉన్న ద్రవ్యోల్బణం ముప్పు
రూపాయి విలువ క్షీణతే కారణం
అడ్డుకోకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ ఆగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 10: రూపాయి మారకం విలువ పతనం.. దేశంలోకి దిగుమతయ్యే ప్రతిదాన్నీ ప్రభావితం చేస్తున్నది. భారతీయ దిగుమతుల్లో అధిక వాటా ముడి చమురుదే. ఆ తర్వాత బంగారం, వెండి, ఎలక్ట్రానిక్స్ వంటివి ఉన్నాయి. నిజానికి అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం వీటి ధరలు తగ్గుముఖం పడుతున్నా.. డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ క్షీణత కారణంగా ఆ లాభం దక్కకుండా పోతున్నది. మునుపెన్నడూ లేనివిధంగా ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో ఈమధ్య రూపీ వాల్యూ 90 మార్కును దాటి పడిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల కాస్త బలపడినా ఇంకా ఆ దరిదాపుల్లోనే కదలాడుతున్నది. ఈ నేపథ్యంలో వాణిజ్య లోటు అంతకంతకూ పెరిగిపోతున్నది. ఈ ఏడాది అక్టోబర్‌లో రికార్డు స్థాయిలో 41.68 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అయినప్పటికీ అటు ఆర్బీఐగానీ, ఇటు కేంద్ర ప్రభుత్వంగానీ పెద్దగా పట్టించుకోవట్లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆర్బీఐ చర్యలు ప్రభావవంతంగా ఉండట్లేదన్న అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి.

బంగారం-వెండికి సెగ

భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల నడుమ అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. స్టాక్ మార్కెట్ల నష్టాలు మదుపరులను గోల్డ్-సిల్వర్ కొనుగోళ్ల వైపునకు నడిపిస్తున్నాయి. భారత్ సహా ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులూ బంగారం, వెండి నిల్వలను భారీగా పెంచుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో దిగజారుతున్న రూపాయి మారకం విలువ.. గ్లోబల్ మార్కెట్‌లో ధరల తగ్గుదల ప్రయోజనాన్ని దూరం చేస్తున్నది. ప్రస్తుతం ఔన్స్ బంగారం అంతర్జాతీయంగా 4,200 డాలర్లు పలుకుతున్నది. అయినప్పటికీ డాలర్‌తో చూస్తే రూపాయి విలువ పతనం దెబ్బకు గత రికార్డు స్థాయి రేట్లకే బంగారాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. దీంతో దేశంలో డాలర్ నిల్వలు కరిగిపోవడమేగాక, వాణిజ్య లోటు పెరుగుతున్నది.

ఎలక్ట్రానిక్స్ దిగుమతులు భారం

గత ఆర్థిక సంవత్సరం (2024-25) దేశంలోని యాపిల్, సామ్‌సంగ్, ఎల్‌జీ, హాయర్, లెనోవో, వర్ల్‌పూల్, మోటోరోలా తదితర దాదాపు డజను సంస్థలు రూ.1.21 లక్షల కోట్లకుపైగా విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2023-24)తో పోల్చితే ఇవి 13 శాతం అధికం.

## వెండి వెలుగులు.. రూ 1.92 లక్షలు పలికిన కిలో ధర

ఈ ఏడాదిలో రూ.1.02 లక్షలు పెరిగిన విలువ

న్యూఢిల్లీ, డిసెంబర్ 10: వెండి వెలుగులు విరజిమ్ముతున్నది. బుధవారం రాకెట్ వేగంతో దూసుకుపోయి మరో చారిత్రక గరిష్ఠ స్థాయికి ఎగబాకింది. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో కిలో వెండి ఏకంగా రూ.1.92 లక్షలు పలికింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ఒకేరోజు కిలో ధర రూ.11,500 ఎగబాకినట్టు అయింది. వెండి చరిత్రలో ఒకేరోజు ఇంతటి స్థాయిలో ఎగబాకడం ఇదే తొలిసారి కావడం విశేషం. దేశీయంగా డిమాండ్ నెలకొనడంతోపాటు గ్లోబల్ మార్కెట్లో కూడా అమ్మకాలు దూసుకుపోవడం ధరలు పెరుగడానికి ప్రధాన కారణమని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. మంగళవారం కిలో ధర రూ.1,80,500గా ఉన్న విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇప్పటి వరకు కిలో వెండి ఏకంగా రూ.1,02,300 లేదా 114 శాతం ఎగబాకింది. డిసెంబర్ 31, 2024న కిలో ధర రూ.89,700గా ఉన్నది. ఈ ఏడాది అక్టోబర్ 10న రికార్డుస్థాయి ఒకేరోజు రూ.8,500 పెరిగింది. మరోవైపు, వెండితోపాటు బంగారం మరింత పెరిగింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.800 ఎగబాకి రూ.1,32,400 పలికింది. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం ధరలు పెరుగడానికి కలిసొచ్చిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4,201.70 డాలర్లు పలుకవగా, వెండి 1.53 శాతం ఎగబాకి రికార్డు స్థాయి 61.60 డాలర్లకు చేరుకున్నది.

## నయా సెల్టోస్ ఆగయా




హైదరాబాద్, డిసెంబర్ 10: కియా ఇండియా.. దేశీయ మార్కెట్‌కు నయా సెల్టోస్‌ను పరిచయం చేసింది. వచ్చే నెల చివరి నుంచి అందుబాటులోకి రానున్న ఈ కారుకోసం ముందస్తు బుకింగ్‌ను ఇప్పటికే ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీ రిటైల్ అవుట్‌లెట్లలో ముందస్తుగా రూ.25 వేలు చెల్లించి బుకింగ్ చేసుకోవాల్సివుంటుందని, ఇలాంటివారికి జనవరి చివరి నుంచి డెలివరీ చేయనున్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో గ్వాంగు లీ తెలిపారు. పెట్రోల్, డీజిల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారు ధర వచ్చే నెల 2న ప్రకటించనున్నట్టు తెలిపారు. ఈ కారులో ఆటోమేటిక్ స్ట్రీమ్‌లైన్ డోర్ హ్యాండిల్, ఐస్ క్యూబ్ ఎల్‌ఈడీ ప్రొజెక్షన్ హెడ్‌ల్యాంప్స్, 30 ఇంచుల ఎల్‌ఈడీ డిస్‌ప్లే, భద్రతా ప్రమాణాలు మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, హిల్-స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ ఫీచర్స్ ఉన్నాయి.

# ఉదయం కవితోదయం

# సాహితీ కవనం

## మార్పు ముసుగులో మనిషి

మనుషుల గోలకు గూడు ఎప్పుడూ ఒకటే
గతం పేరుతో గాయాల జాబిలి
ఒంటరితనం తల దాచుకున్న మూల

కూడు గుడ్డ నీడ నీటి కథ
కాలం చక్రం తిరిగినా మారలేదు
బానిసత్వం మాత్రం పేరు మార్చి నవవాదం కుర్చీలో కూచుంది

రాబందుల పాత దాహమే కొత్త దుస్తుల్లో అమాయకులే ఇంకా రక్తపువ్వులా వికసిస్తుంటే

పేదరికం అనే పిశాచి శతాబ్దాలు మారినా చిరునవ్వు చిందించదు చీకటి చెరలో బేలతనపు జనాలు పరుగులు పెట్టి తమ నీడనే దాటలేరు

ఆస్తి కోసం మెరుపులా పడే
మోసపు దెబ్బలు దహించే అగ్నికీలలు వర్గాల కూటములు యుద్ధాల నిండా క్రూసేడుల రాగం ఇంకా ఆగని యుగం

మత మూతల ముసుగుల్లో
చెదరని చీకటి జాతి ప్రాంతాల గీతల్లో విసిరే విధ్వంసపు నిప్పులు

ఇప్పుడు భాష అనే కొత్త ఆయుధం విషం పూసిన రాజకీయ తూటా
జగత్తు ఎంత తిరిగినా
మానవుడు తన గుండెలోని చీకటిని ఎప్పటికీ తెల్లవార నివ్వడు

నాగరికత ఎన్ని మెట్లు ఎక్కినా
మనిషి గతి మాత్రం కొత్త పేరుతో పాత కథే



రచన..సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ చురకశ్రీ కావలి నెల్లూరు జిల్లా.

## బతుకు మెరురుపులు

నవ్వుతూ బతుకుము
బాధలను మరువు
హాయిగా జీవించుము
గతాన్ని విడువు

జరిగేది జరుగుతుంది
చేయాలి ప్రయత్నము
ప్రయత్నం మనది
ఫలితం దైవాదీనము

దేహము మనది
జీవం పరమాత్మునిదే
రేపడిది తెలియనిది
భారమంత భగవంతునిదే

కాలం విలువ
బంగారం లాంటిది
బతుకు విలువ
ఎంతో విలువైనది

మంచితనంతో జీవించు
పరులకు కీడెంచకు

అభిమానంతో బతుకనెంచు
అక్రమంగా సంపాదించకు

భగవంతుని నమ్ముకొనుము
ప్రయత్నం మానబోకు
సంకల్పం గావించుము
పట్టుదల విడువబోకు

ఓటమితో కృంగకుము
విజయంతో ఉప్పొంగకు
నిరాశను పడబోకుము
అత్యాశను పడబోకు

పరులను కష్టపెట్టకు
నీవారిని దూరముంచకు
చిన్నారులను హింసించకు
పెద్దవారిని దూరబోకు



అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
మెరుపు శ్రీ పోతన

## అనివార్యం

కాలం కలిసి రాకుంటే
ప్రాణం నిలువ లేకుంటే
ఎంతకష్టపడినా ఏమి సుఖం
బాధపడితే వచ్చునా గతం!

ఏరువాక ఎంత సాగినా
విత్తు ఎంతఏపుగా మొలిచినా
వరుణుడు కరుణించకుంటే
పడిన కష్టం మట్టి పాలే!

నిష్టలేని ప్రార్ధనలు ఎన్నిమొక్కిన
కష్టపడని ఫలితం ఎంతున్న
ఆలోచనలకు హద్దులేకున్నా
బూడిదలో పోసిన పన్నీరే!

గడపలోపల గమ్యం మరిచి
మర్మం తెలియని ఆలోచనతో
విధుల్లో ఊక దంప్పుడ్లుతో
ఎగసిపడిన ఏమి ప్రయోజనం!

నేలనోదిలి సాము చేయాలన్న
నింగికెగిసి వెలుగు అవ్వాలన్న
ఇంట గెలిచి రచ్చ గెలువు
విజ్ఞతతో విధేయుడై నిలువు!




డా.ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు, ఖమ్మం జిల్లా.

## అమ్మాయిలూ.. జాగ్రత్త... తస్మాత్ జాగ్రత్త..!



అమ్మాయిలూ
జాగ్రత్త...తస్మాత్ జాగ్రత్త..!
మీ జీవితాన అడుగడుగునా
గండాలే ఆరని అగ్నిగుండాలే...
సుఖదుఃఖాల సుడిగుండాలే

చుట్టూ...
నట్టేట ముంచే నయవంచకులే...
నవ్వుతూ కాటేసే కాలసర్పాలే...
గులాబీలు పట్టుకుతిరిగే గుంటనక్కలే...
ప్రేమించంటూ వెంటపడే పిచ్చికుక్కలే...

ఓ వరాల వన దేవతల్లారా...
అందాల అతిలోక సుందరీమణులారా...
మీరు ఆ బ్రహ్మ
సప్తవర్ణాలతో గీసిన బంగారు బొమ్మలు

ఓ అమాయకపు అమ్మాయిల్లారా..!
నచ్చినోన్ని ప్రేమించండి...!
కాని పిచ్చిగా కాదు... పచ్చిగా కాదు
నో అంటే పీకలు కోసేంతగా
ప్రాణాలు తీసేంతగా కాదు..!

ఆశించండి..! కాని అందనిద్రాక్షని
తెలిసీ అర్రులుచాచి అలుసై పోకండి...

ఆరాధించండి..! కాని...వేషధారుల్ని...
దగాకోరుల్ని...పాషాణహృదయుల్ని...

శాడిస్టు ల్ని...కసాయోళ్ళను కాదు...

ప్రేమ గుడ్డిదై గడ్డిమేస్తే...
గుండెల్లో ఐత్నా . . ఏష్ఠిగునపాలు
గుచ్చితే...కన్నుమూసేది ఒక్కరే

కాని కారుచీకట్లో కలిశాక
అది "కల్తీ ప్రేమని" తెలిశాక
కాదంటే కడుపులో కత్తితో కసిదీరా
పొడిస్తే కాలగర్భంలో కలిసేది ఇద్దరు...

అది తెలుసుకోరేం...
ఏరుదాటి తెప్పతగలేసే ఈ మోసగాళ్లు...
తియ్యని మాటలు చెప్పే ఈ తేనెటీగలు...
నటనలో ఆరితేరిన ఈ టక్కరి నక్కలు...
ప్రేమకు అర్థం ఎరుగని ఈ పిచ్చికుక్కలు...

ఓ అమాయకపు
బంగారు తల్లుల్లారా
నా మాట నమ్మండి
ప్రేమ హాబీ కాదు అదొక ఊబి
పిచ్చిప్రేమలో మునిగిపోకండి పీకలదాక
ఆకులు పట్టి ఏంలాభం చేతులు కాలాక

అందుకే వేడివయసులో దారితప్పి
వేటగాళ్ల వలపుబాణాలకు
బలైపోయే ఓ బంగారుజింకల్లారా..!
మీ అందం కారాదు
మీ ముందరి కాళ్లకు బంధం
మీ అమాయకత్వం
మీ అజ్ఞానం కారాదు మీకు ఒక శాపం
మీ ఆశ...ఆకర్షణ కారాదు ఓ అగ్నిగుండం
అమ్మాయిలూ జాగ్రత్త...తస్మాత్ జాగ్రత్త..!



రచన: కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్

## మాతృమూర్తి (అమ్మా!)

అమ్మా!
నా భారాన్ని
నవ మాసాలు మోసి
నీ శ్వాస తో
నాలో ప్రాణాలు పోసి
మరణ యాతనలు సహించి
జన్మ మిచ్చావు నన్ను...

చను పాల రూపములో
నీ రక్తాన్నే
త్రాగి పెరిగాను నేను...

అమ్మా, ఎలా మర్చి పోనమ్మా
నా సుఖము కోసము
నీవెత్తిన కష్టాలు,
నీ కొచ్చిన బాధలు?...

ఎలా మర్చి పోనమ్మా
నా సుఖము కోసము
నీ హృదయ విలాప వేదన?...

ఏం ఏం మర్చి పోనమ్మా
నా కోసము నీవు

ఏకాంతములో దాగి
ఏడ్చిన ఆ ఏడ్పులా?...

ఎవరు చూడగానే
కొంగుకొనతో
చెరిపినా ఆ కన్నీళ్లా?...

నొక్కి పట్టిన
పెదాల నుండి
బయట పడ్డ
ఆ వెక్కిళ్ళ చప్పుడా?...

ఏం ఏం మర్చి పోనమ్మా?

నేను ఏడ్చినప్పుడు
నన్ను నవ్వించడానికి
నా కోసము
చిన్న పిల్లవై
నాతో ఆటలాడిన
నీ గొప్పతనమెవ్వరికి
సాధ్యమైందమ్మా?

ఎలా మరిచేదమ్మా

ఒంటె గుళ్ఞము
ఏనుగుల పేరుతో
ఆప్యాయంగా తినిపించిన
ఆ అన్నపు ముద్దల తీపి?

అమ్మా!
అలసి పోయిన నా మనసు
ఆకాంక్షిస్తోంది
విశ్రాంతి కోసము
నీ ఒడి వెచ్చదనాన్ని...

అమ్మా!
జీవితపు ప్రయాణములో
కాసేపాగిజి
ఒక కునుకు తీయాలన్పిస్తోంది
నీ కొంగు నీడలో...



-డా. మొహమ్మద్‌షకీల్
తాజ్‌మొహమ్మద్ జాఫరీ,
మంచర్ (పూణే) మహారాష్ట్ర,
భారత్

## అమెజాన్ 3 లక్షల కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 10: ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్.. వచ్చే ఐదేండ్లకాలంలో భారత్‌లో 35 బిలియన్ డాలర్లు లేదా రూ.3.14 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ప్రకటించింది. ఏఐ ఆధారిత డిజిటలైజేషన్, ఎగుమతుల్లో వృద్ధి, ఉద్యోగాలను సృష్టించడానికి భారీ స్థాయిలో నిధులను ఖర్చు చేయబోతున్నట్టు కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ తెలిపారు. అలాగే భారత్ నుంచి ఎగుమతులు 80 బిలియన్ డాలర్లు లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు. 20 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి మరోవైపు, 2030 వరకు పది లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా, సీజనల్ ఉద్యోగులను నియమించుకోనున్నట్టు ఆయన ప్రకటించారు. 2010 నుంచి ఇప్పటి వరకు భారత్‌లో సంస్థ 40 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో వచ్చే ఐదేండ్లలో మరో 35 బిలియన్ డాలర్ల మేర నిధులను ఖర్చు చేయబోతున్నట్టు ఆయన చెప్పారు. ఇప్పటికే అమెరికాకు చెందిన టెక్నాలజీ దిగ్గజాలు మైక్రోసాఫ్ట్ 17.5 బిలియన్ డాలర్లు, గూగుల్ 15 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ఇదివరకే ప్రకటించారు

## పర్వత శిఖరం..!




పెట్టని కోటలా
రాజసంతో
అజేయంగా
అద్భుతంగా
నిలుచున్నవి పర్వతాలు
కనువిందు చేస్తోన్నవి పర్వతాలు.
పర్వతారోహకులకు
జిజ్ఞాస పెంచుతూ
ఆతృత కలిగిస్తూ
ఆనందం పంచుతూ
మురిపిస్తున్నవిజి
మైమరీపిస్తున్నవి పర్వతాలు.
రహస్య భరితంగా
బహు రమణీయంగా
చూడ కమనియంగా
జీవ నిలయమై
అబ్బురపరుస్తున్నాయి
ఆచ్చర్యం కలిగిస్తున్నాయి పర్వతాలు
మధుర భావనా స్మృతులు.



యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం

## టూత్‌బ్రష్‌ల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన విషయాలివే..!

అందమైన దంతాల వరుస కావాలన్నా.. దంతాలు మిల మిలలాడుతూ మెరవాలన్నా.. ఎవరైనా ఏం చేయాలి? దంతాలను సరిగ్గా తోమాలి. శుభ్రం చేసుకోవాలి. అంతే..! కానీ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అధిక శాతం మంది దంతాలను సరిగ్గా తోమడం లేదట. నిత్యం రెండు సార్లు దంతధావనం చేయాలని డెంటిస్టులు చెబుతున్నా, కనీసం ఒక్కసారి తోమినప్పుడు కూడా దంతాలను ఎవరూ సరిగ్గా శుభ్రం చేసుకోవడం లేదట. దీని వల్ల అనేక దంత సమస్యల బారిన పడాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఈ క్రమంలో దంత సంరక్షణ కోసం ఉపయోగించే టూత్‌బ్రష్ పట్ల కూడా కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

**సాఫ్ట్ బ్రిజిల్స్ ఉంటేనే..**

సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి. ఎందుకంటే హార్డ్ బ్రిజిల్స్ దంతాలకు, చిగుళ్లకు హాని కలిగిస్తాయి. కాబట్టి సాఫ్ట్, అల్ట్రా సాఫ్ట్ అని రాసి ఉన్న టూత్‌బ్రష్‌లను మాత్రమే వాడాలి. కనీసం 3, 4 నెలలకోసారి అయినా టూత్ బ్రష్‌లను మార్చాలి. లేదంటే వాటిలో బాక్టీరియా పెరిగిపోయి అవి నేరుగా మన జీర్ణాశయంలోకి వెళ్లి ఇతర అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అయితే ఫ్లూ జ్వరం, దగ్గు, జలుబు వంటివి వచ్చినప్పుడు కూడా టూత్‌బ్రష్‌లను మార్చాలి. ఎందుకంటే అవి తగ్గాక కూడా బాక్టీరియా ఆ బ్రష్‌లలో అలాగే ఉంటుంది. దీంతో మళ్లీ మనకు ఆ అనారోగ్యాలు కలిగేందుకు అవకాశం ఉంటుంది. చాలా మందికి టూత్‌బ్రష్‌లను బాత్‌రూంలలో పెట్టడం అలవాటు. అయితే ఆ అలవాటును ఇప్పుడైనా మానండి. ఎందుకంటే బాత్‌రూంలలో ఉండే హానికరమైన బాక్టీరియా మన టూత్‌బ్రష్‌ల పైకి సులభంగా చేరుతుంది. దీని వల్ల కూడా మన ఆరోగ్యం చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి వాష్‌రూంలలో టూత్‌బ్రష్‌లను ఉంచకూడదు.

**ఇతరుల టూత్ బ్రష్‌లతో కలిపి..**

ఒకే బాక్స్‌లో అన్ని టూత్‌బ్రష్‌లను కూడా ఉంచకూడదు. లేదంటే ఇతరుల బ్రష్‌లలో ఉండే బాక్టీరియా మన బ్రష్‌లపై కూడా చేరేందుకు అవకాశం ఉంటుంది. మన నోట్లో ఎల్లప్పుడూ 200 నుంచి 500 రకాల బాక్టీరియా నివాసం ఉంటుందట.

# చిత్రోదయం

# సినిమా నిర్మాణం ఎవిరి ఇష్టం వారిదే

**అన్నగారు ప్రచార కార్యక్రమంలో కార్తీ**



సినిమాను తెరకెక్కించడంలో ఎలాంటి రూల్స్ లేవని నటుడు కార్తి అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అన్నగారు వస్తారు' నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించగా, డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా కార్తి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సినిమాను ఇలానే తీయాలి అని రూల్స్ ఉండవు. మనకు నచ్చినట్లు ప్రేక్షకులకు నచ్చేవిధంగా తెరకెక్కించవచ్చు. ఈ విషయంలో ఎవరి వ్యక్తిగత నిర్ణయం వారిది. ఎవరికి నచ్చినట్లు వాళ్లు రూపొందిస్తారు. ఈ విషయంలో ఎవరూ ఎవరికీ నేర్పించలేరు. మనం చిన్నప్పటి నుంచి చూసిన సినిమాల ప్రభావం మనపై ఎక్కువగా ఉంటుంది. మంచి చిత్రాలు రూపొందిస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరణ చూపిస్తారు. 'అన్నగారు వస్తారు'లో మంచి ఫైటింగ్ సీన్స్ ఉన్నాయి. అవి సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని చెప్పారు. ఇక తాను ఇండస్ట్రీక్రి రావడానికి ముందు అమెరికాలో వర్క్ చేసినట్లు కార్తి తెలిపారు. 'నేను అమెరికాలో మూడు సంవత్సరాలు చదువుకున్నాను. అక్కడ పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసి ఇక్కడకు వచ్చాను. నేను చదువు మానేసి సినిమాల్లోకి వెళ్తాను అని చెప్పగానే అక్కడి వాళ్లందరూ షాక్ అయ్యారు. నువ్వు ఇంత మంచి స్టూడెంట్‌వి సినిమాల్లోకి ఎందుకు వెళ్లడం అన్నారు. ఆ రంగానికి వెళ్లకు కెరీర్ మొత్తం పాడైపోతుంది అన్నారు. నేను ఇండస్ట్రీక్రి రావడానికి మా కుటుంబం చాలా సపోర్ట్ చేసింది' అని వెల్లడించారు.

# అఖండ-2 విడుదలతో పలు సినిమాలు వాయిదా




టాలీవుడ్ మాస్ యాక్షన్ జానర్‌లో భారీ అంచనాలు సెట్ చేసిన నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'అఖండ 2: తాండవం' 12 నుంచే ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ వాయిదా పడిన తర్వాత మరింత హైప్‌ను సొంతం చేసుకుంది. చివరకు డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్ షోలు, 12 నుంచి ఫుల్ ఫ్లెడ్జ్ రిలీజ్ అని అధికారికంగా ప్రకటించడంతో, ఇప్పటికే ఆ తేదీకి షెడ్యూల్ చేసుకున్న పలు చిత్రాల విడుదల తేదీలలో మార్పులు చేసుకోక తప్పలేదు. అఖండ 2 రిలీజ్ డేట్‌ను ప్రకటించే వరకు ఇతర సినిమాలన్నీ సస్పెన్స్‌లో పడిపోయాయి. అఖండ 2..డిసెంబర్ 12కా లేదంటే , క్రిస్మస్ సీజన్‌లో విడుదలవుతుందో తెలియక ఆ సమయంలో రిలీజ్‌కి సిద్ధమైన పలు సినిమాలు తమ విడుదల తేదీలను మార్చుకోవాలా లేదా అనే సందిగ్ధతలో ఉన్నాయి. ఆ సమయంలో, బాలయ్య సినిమాపై క్లారిటీ వచ్చిన వెంటనే కొన్ని నిర్మాణ సంస్థలు తమ ప్లాన్‌లను మార్చేశాయి. డిసెంబర్ 12న రావాల్సిన రోషన్ కనకాల-సందీప్ రాజ్ కాంబినేషన్ చిత్రం 'మోగ్లీ' ఒక రోజు వెనక్కి తగ్గి డిసెంబర్ 13కి మారింది. నందు నటించిన 'సైక్ సిద్దార్థ్' అయితే ఏకంగా నూతన సంవత్సర కానుకగా జనవరి 1 న రిలీజ్‌కి సిద్ధమైంది.ఇక ఈ జాబితాలో సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం కూడా చేరింది. రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా తెలుగు స్టేట్స్‌లో శంకర్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం 'శివాజీ' ని రీరిలీజ్ చేయాలని అనుకున్నారు. కాని అఖండ 2 ప్రభావంతో ఆ చిత్రం కూడా వాయిదా పడింది. ఈ పరిణామాలు చూస్తుంటే మార్కెట్‌లో అఖండ 2 హవా ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. బాలయ్య-బోయపాటి కాంబో ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన నేపథ్యంతో ఈ సినిమా పై అపారమైన అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే వారం ఆలస్యంగా వస్తున్న అఖండ 2 ఈ భారీ హైప్‌ను నిలబెట్టుకుంటుందా? బాక్సాఫీస్ వద్ద అదే స్థాయి తాండవం చేస్తుందా? అన్నది మరో 24గంటల్లోనే తేలనుంది.



# త్రివిక్రమ్-వెంకటేశ్ కాంబో

**ఆదర్శ కుటుంబం టైటిల్ ఖరారు**



త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా రూపొందుతున్న మూవీని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'హౌస్ నం47 ' అనేది ఉప శీర్షిక. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన తర్వాత దీనికి సంబంధించిన ఎన్నో పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటికి చెక్ పెడుతూ ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. అలాగే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు తెలుపుతూ వెంకటేశ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. వచ్చే ఏడాది వేసవిలో దీన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాజాగా పంచుకున్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ సింపుల్‌లుక్‌లో మధ్యతరగతి వ్యక్తిగా ఆకట్టుకుంటున్నారు. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇదివరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం బలంగా వినిపిస్తోంది. దీనితో పాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకర వరప్రసాద్'లో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం -3'తో మరోసారి థ్రిల్ పంచనున్నారు.

# క్రీడోదయం

# రెండో స్థానానికి విరాట్ కోహ్లా

**ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ విడుదల**



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా రిలీజ్ చేసిన వన్డే ర్యాంకింగ్స్?లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రెండో స్థానానికి దూసుకెళ్లాడు. రీసెంట్?గా సౌతాఫ్రికా సిరీస్?లో సత్తా చాటడంతో విరాట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం అతడు 773 రేటింగ్స్?తో రెండో స్థానంలో ఉన్నాడు. భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. అతడు 781 రేటింగ్ పాయింట్లతో టాప్?లో కొనసాగుతున్నాడు. వన్డే ర్యాకింగ్స్?లో టాప్ - 2 స్థానాల్లో టీమ్ఇండియా బ్యాటర్లే ఉండడం విశేషం.టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చేసిన భారత సీనియర్ బ్యాటర్లు కోహిత్, విరాట్ వన్డేల్లోనే కొనసాగుతున్నారు. 2027 వరల్డ్?కప్?లో ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ ఇద్దరు స్టార్లు ప్రస్తుతం అత్యుత్తమ ఫామ్? కనబరుస్తున్నారు. టీమ్ఇండియా ఆడిన గత రెండు సిరీస్?ల్లో ఈ ఇద్దరే టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆక్టోబర్?లో ఆసీస్? సిరీస్?లో రోహిత్ శర్మ, ఇటీవల ముగిసిన సౌతాఫ్రికా సిరీస్?లో విరాట్ కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్?' లుగా నిలిచారు. దీంతో లేటెస్ట్ ర్యాంకింగ్స్?లో టాప్ 2 స్థానాల్లో కొనసాగుతున్నారు.అక్టోబర్ నెలలో ఆసీస్?తో జరిగిన వన్డే సిరీస్?లో రోహిత్ శర్మ ఆకట్టుకున్నాడు. దాదాపు ఏడు నెలల తర్వాత ఈ సిరీస్?తోనే ఇంటర్నేషనల్ క్రికెట్?లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. తొలి మ్యాచ్?లో విఫలమైనా, తర్వాత రెండు వన్డేల్లోనూ హిట్?మ్యాన్ తనదైన ఆటలో అలరించాడు. అడిలైడ్‌లో 73 పరుగులతో ఆకట్టుకున్న రోహిత్, సిడ్నీ వన్డేలో (121లిపరుగులు ) సెంచరీతో అదరగొట్టాడు. మొత్తం సిరీస్?లో 202 పరుగులు బాదాడు.ఇటీవల ముగిసిన సౌతాఫ్రికా సిరీస్?లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. మూడు మ్యాచ్?ల్లోనూ రాణించాడు. ఇందులో 2 సెంచరీలు, 1 హాఫ్ సెంచరీ ఉండడం విశేషం. 151 యావరేజ్?తో విరాట్ 302 పరుగులు చేశాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. వన్డే కెరీర్?లో విరాట్?కు ఇది 12వ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్. ఈ క్రమంలో శ్రీలంక మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య (11)ను అధిగమించాడు. ఈ లిస్ట్?లో సచిన్ తెందూల్కర్ (15) తర్వాతి స్థానంలో కొనసాగుతున్నాడు.ఇక బౌలింగ్ విభాగంలో స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 655 రేటింగ్ పాయింట్లతో కుల్దీప్ వన్డే బౌలింగ్ ర్యాకింగ్స్?లో ప్రస్తుతం మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. 710 రేటింగ్స్?తో అఫ్గానిస్థాన్ బౌలర్ రషీద్ ఖాన్ టాప్?లో ఉండగా, ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ (670 రేటింగ్స్?) రెండో ప్లేస్?లో ఉన్నారు. ఆల్?రౌండర్ల జాబితాలో అఫ్గాన్ క్రికెటర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ (334 రేటింగ్స్) టాప్?లో ఉన్నాడు.

## టీ20 క్రికెట్‌లో మోహిత్ అహ్లావత్ విధ్వంసం

క్రికెట్ ప్రపంచంలో, ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌లో పరుగుల వరద పారడం మనం చూస్తూనే ఉంటాం. కానీ, తాజాగా జరిగిన ఒక మ్యాచ్‌లో నమోదైన గణాంకాలు చూస్తే క్రీడాభిమానులు ఆశ్చర్యంతో నోరెళ్లబెట్టాల్సిందే. ఎందుకంటే, ఆ మ్యాచ్‌లో 20 ఓవర్లలో ఒక జట్టు ఏకంగా 416 పరుగులు చేసింది. అంతకంటే మరో విశేషం ఏమిటంటే, ఈ మ్యాచ్‌లో ఒకే ఒక్క బ్యాటర్ 300 పరుగుల మైలురాయిని దాటేయడం గమనార్హం.ఇప్పుడు చెప్పబోయే ఆటగాడు భారతదేశానికి చెందినవాడు. అతను టీ20 క్రికెట్‌లోనే 300 పరుగులు చేశాడు. భారత బ్యాట్స్‌మన్ మోహిత్ అహ్లావత్ 2017లో జరిగిన టీ20 మ్యాచ్‌లో ట్రిపుల్ సెంచరీ సాధించాడు. ఆ మ్యాచ్‌లో అతను టీ20 క్రికెట్‌లో విధ్వంసం సృష్టించాడు. 39 సిక్సర్లు, 14 ఫోర్లు బాదాడు. ఈ మ్యాచ్‌లో బౌలర్లు భారత బ్యాటర్ ముందు తేలిపోయారు. మావి %శ×% వర్సెస్ ఫ్రెండ్స్ 11 మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ అద్భుతం చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో, 21 ఏళ్ల మోహిత్ అహ్లావత్ ట్రిపుల్ సెంచరీ సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ టీ20 మ్యాచ్ ఢిల్లీలో జరిగిన స్థానిక క్రికెట్ టోర్నమెంట్‌లో జరిగింది. ఫ్రెండ్స్ 11తో జరిగిన మ్యాచ్‌లో మోహిత్ అహ్లావత్ 72 బంతుల్లో 300 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో, మోహిత్ అహ్లావత్ కేవలం సిక్సర్ల ద్వారానే 234 పరుగులు చేశాడు. 56 పరుగులు ఫోర్ల ద్వారా వచ్చాయి. అంటే, తన పరుగులలో ఎక్కువ భాగం సిక్సర్ల ద్వారానే సాధించాడు. మావి ఎలెవెన్ ఈ %ట%20 మ్యాచ్‌లో 20 ఓవర్లలో 416 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా ఫ్రెండ్స్ 11 జట్టు 216 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ఆ జట్టు ఘోర పరాజయాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. రికార్డు సృష్టించిన టీ20 క్రికెట్ ఆటగాడు మోహిత్ అహ్లావత్ గురించి మాట్లాడితే, అతను భారత జట్టు స్టార్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్‌తో కలిసి రంజీ ట్రోఫీలో ఆడాడు. పంత్ కంటే ముందు రంజీ ట్రోఫీలో ఆడే అవకాశం అతనికి లభించింది. కానీ, అతని కెరీర్ ముందుకు సాగలేదు. ఆర్థిక పరిమితులు దీనికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. గతంలో, టీ20 క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ (175లి ఐపీఎల్‌లో) పేరిట ఉండేది. అంతర్జాతీయ టీ20లలో ఆరోన్ ఫించ్ (172) పేరిట ఉంది. అలాగే, ఇటీవలే నేపాల్ జట్టు అంతర్జాతీయ టీ20లో 314 పరుగులు చేసి రికార్డు సృష్టించింది.



Edited, Published and Owned by Lakshmi Narayana.B and printed at Dohil Publications. #B 28/07, R.G.K. Apartments, All India Radio Station Lane, Bellary Road, Kurnool - 518003.A.P.And Published from # B 28/07, R.G.K. Apartments. All India Radio Station Line Bellary Road, Kurnool - 518 003. A.P. Editor Lakshmi Narayana. B Reg. No. APTEL/2013/51636. Email.telugudailyudayam.gmail.com, dohilpublications@gmail.com, Web:www.metroudayam.com, Cell: +91-916-000-3999, +91-916-000-4999, +91-916-000-5999.